## అక్రమ నిర్మాణాలు నిలిపివేత



అక్రమ నిర్మాణాలనుపరిశీలిస్తున్న తహశీల్దారు రవి

పీలేరు, మార్చి 17 ప్రభాతవార్త:

స్థానిక తిరుపతిరోడ్డు మార్గంలోని ఏపీ టూరిజం కు కేటాయించిన స్థలంలో అక్రమ నిర్మాణాలను స్థానిక తహశీల్దారు రవి, తమ సిబ్బందితో వెళ్లి నిలిపి వేశారు. శుక్రవారం ఏపీ టూరిజం స్థలంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని రాయచోటి ఆర్డీవో రంగ స్వామి ఆదేశాలు మేరకు ఈస్థలం వద్దకు చేరుకుని పరిశీలించి నిర్మాణ పనులను నిలిపివేశారు. ఆక్రమంగా చేసిన బోరును కూడా తహశీల్దారు రవి తెలిపారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటివారినైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏపీ టూరిజం కౌన్సిలర్ మెంబర్ షాకీర్, వీఆర్వోలు హేమంత్‌నాయక్, యోగానందలు పాల్గొన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 18 మార్చి 2023


## వివాద స్థలాన్ని పరిశీలించిన సబ్‌కలెక్టర్



చిట్వేలి, మార్చి 17 ప్రభాతవార్త

చిట్వేలి గ్రామ పరిధిలో ఎన్నో సంవత్సరాలుగా వివాదాస్పదంగా ఉన్న 'సయ్యద్ బురందిన్ దర్గా' స్థలాన్ని రాజం పేట సబ్‌కలెక్టర్ ఫర్హాన్ అహ్మద్‌ఖాన్ శుక్రవారం సాయంత్రం స్థానిక తహశీల్దారు మురళీకృష్ణతో కలిసి పరిశీలించారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఇరువర్గాల వారిని పిలిచి వారిరువురి వాదన, ప్రతివాదనలను అడిగి తెలుసుకొన్నారు. తహశీల్దారు మురళీకృష్ణ మాట్లాడుతూ సమస్యగా ఉన్న ఈ స్థలంపై ఇరువర్గాలతో విచారణ జరిగిందని, త్వరలోనే ఎలాంటి సమస్య లేకుండా ఈ భూ సమస్యను సామరస్యంగా పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శేషరాజు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# పశ్చిమరాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎంవి రామచంద్రారెడ్డి విజయం

### ఆనందోత్సవాలు జరుపుకున్న అభిమానులు, కార్యకర్తలు -ఎంవి రామచంద్రారెడ్డికి పలువురు అభినందనలు

కడప, మార్చి 17 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో ఇటీవల జరిగిన రెండు ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానం ఎన్నికల్లో వైసిపి వ్యూహం ఫలించినట్లు కనిపిస్తోంది. ఎన్నికలు జరిగిన రెండు స్థానాలను వైసిపి మద్దతు ఇచ్చిన అభ్యర్థులే విజయం సాధించడం విశేషం. తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో వైసిపి మద్దతు పలికిన నెల్లూరు జిల్లాకు చెందిన పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విజయం సాధించారు. కృష్ణ, చైతన్య విద్యాసంస్థల అధినేతగా ఆయనకు పేరుంది. నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాల్లో ప్రైవేటు విద్యాసంస్థలతో సంబంధాలు వున్నాయి. అందులో భాగంగా వైసిపి మద్దతుతో పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పోటీ చేసి పిడిఎఫ్ అభ్యర్థి బాబురెడ్డిపై గెలుపొందారు. అదేవిధంగా పశ్చిమరాయలసీమ శాసనమండలి స్థానంలో వైసిపి మద్దతుతో పోటీ చేసిన ప్రైవేటు స్కూల్స్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రామచంద్రారెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసులురెడ్డిపై 165 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఏ అభ్యర్థికి సరైన మెజార్టీ రాకపోవడంతో ఎలిమినేషన్ ప్రక్రియ చేపట్టారు. చివరికి తక్కువ ఓట్లతో వైసిపి అభ్యర్థి బయటపడ్డాడు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన ఒంటేరు శ్రీనివాసులురెడ్డి తుదివరకు గట్టిపోటీ ఇచ్చారు. ఆయనకు వచ్చిన ఓట్లను చూస్తే పోరాడి ఓడినట్లు అయింది. పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన కత్తి నరసింహారెడ్డి మూడవస్థానంలో నిలిచారు. ఇదిలా వుండగా ఎన్నికలు జరిగిన రెండు ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానాల్లో వైసిపి గెలవడం విశేషం. అయితే ప్రైవేటు స్కూళ్లు, ప్రైవేటు కళాశాలల టీచర్లు, అధ్యాపకులు ప్రధానంగా ఓట్లు వేయడం ద్వారానే వైసిపి మద్దతుదారులు గెలిచారనే అభిప్రాయం వుంది. వైసిపి ప్రభుత్వంపై ప్రభుత్వ టీచర్లలో వ్యతిరేకత వుండడాన్ని దృష్టిలో వుంచుకుని వైసిపి ప్రభుత్వం ప్రైవేటు స్కూల్ టీచర్లకు ఓటు హక్కు కల్పించి వారు కూడా ఎన్నికల్లో పాల్గొనేలా చేయడంలో వైసిపి సక్సెస్ అయింది. అందుకే ఫలితాలు వచ్చాయన్న అభిప్రాయం వుంది. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే టీచర్లు, ప్రధానోపాధ్యాయులు, వివిధ ఉద్యోగ సంఘాల గొడుగుల కింద వుండడం ఆయా ఉద్యోగ సంఘాలు వేర్వేరుగా పోటీ చేయడం తదితర కారణాల వల్ల ఓట్లలో చీలికి వచ్చి పిడిఎఫ్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, హెడ్‌మాస్టర్ల అసోసియేషన్, తదితర సంఘాల తరుపున పోటీచేసిన అభ్యర్థులు ఓడిపోయారనే అభిప్రాయం వుంది.



పశ్చిమరాయలసీమ ఉపాధ్యాయ ఎన్నికల్లో గెలుపొందిన యం.వి. రామచంద్రారెడ్డి డిక్లరేషన్ ను అందజేస్తున్న అనంతపురం కలెక్టర్ నాగలక్ష్మి

## సంకరీకరణ వృద్ధి పండ్లతో ప్రజల ప్రాణాలకు ముప్పు

- రసాయన ఎరువులు తగ్గించాలంటున్న వినియోగదారులు
- సేంద్రియ వ్యవసాయం గాడి తప్పుతోంది
- రసాయనాల వాడకం పెరుగుతోంది



కాకర, హైబ్రీడ్ వంకాయకు సూది వేస్తున్న వ్యాపారులు

ఓబులవారిపల్లె, మార్చి 17, ప్రభాతవార్త:

ఆధునిక వ్యవసాయం ముసుగులో వికృత వ్యవసాయం చేస్తున్నారు. వ్యవసాయ, ఉద్యాన పంటల దిగుబడిలో మంచి లాభాలు పొందాలన్న పేరాశతో కొందరు తప్పుడు చేష్టలు చేస్తున్నారు. ఉద్యాన అధికారులు వ్యవసాయాధికారులు సలహాలను పెడచెవిన పెడుతున్నారు. విడి విడి పరిజ్ఞానంతో మోతాదుకు మించి రసాయనిక ఎరువులు వాడుతున్నారు. అంతకు మించి కాయ నాణ్యత దిగుబడి పెరగడానికి రసాయనాల ఎరువులను ఇంజెక్షన్ రూపంలో వినియోగిస్తున్నారు. వీటి ద్వారా రుతువుకు రాకుండానే పండ్లు రుతువుకు రావడం వల్ల కాయల్లో ఉన్న కెమికల్ నిల్వ ఉండడంతో అవి ప్రజలు ఆహారంగా తీసుకోవడం వల్ల కిడ్నీలు, లివర్ వ్యాధులు వచ్చి ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతారని వైద్యులు చెబుతున్నా వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా కొందరు వ్యాపారులు ఇలాంటి వికృత చేష్టలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు. చీనీ, బత్తాయి, ఆపిల్ పండ్లు సైతం కొన్ని రసాయనాలు కలిపిన నీటిలో తడిపి ఉండడంతో అవి రంగు మారి కాయ పండుగా ఉండడంతో వారి వ్యాపారాలు అనుకూలంగా సాగుతున్నాయి. అదే తరహాలో కాకర, హైబ్రీడ్ వంకాయ, కర్బూజ, దోస, సొరకాయ తదితర కూరగాయల్లోనూ సూదుల ద్వారా రసాయనాలు వాడడంతో కాయ రంగు మారి రుతువుకు వస్తున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నా వీటి వల్ల ప్రజల ప్రాణాలకే ముప్పు అని ముక్తకంఠంతో చెబుతున్నారు. వీటిని కొందరు వ్యాపారులు, రైతులు అత్యాశతో అధిక దిగుబడులు వస్తాయనే ఈ రసాయన ఎరువులు వాడుతున్నారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా సంబంధిత వ్యాపారులు అత్యాశ వీడి నాణ్యమైన పంట ప్రకృతి వ్యవసాయంతో పండించి ప్రజలకు విక్రయించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. లేకపోతే ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతారని పలువురు చెబుతున్నారు.

## యుద్ధ ప్రాతిపదికన పునరావాస గ్రామాలకు మౌలిక వసతులు

### - సబ్ కలెక్టర్ పరహాన్ అహ్మద్ ఖాన్



రూటు మ్యాప్‌ను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

ఓబులవారిపల్లె, మార్చి 17, ప్రభాతవార్త:

మంగంపేట పంచాయతీలో ఉన్న కాపుపల్లె, హరిజనవాడ, అరుంధతీవాడ అగ్రహార గ్రామాలకు సంబంధించి పునరావాస గ్రామాల్లో మౌలిక వసతులు రూపకల్పన కోసం శుక్రవారం రాజంపేట సబ్ కలెక్టర్ పరహాన్ అహ్మద్ ఖాన్ రూటు మ్యాప్‌ను పరిశీలించారు. పునరావాస ఇంటి స్థలాలకు అన్ని విధాలా అన్ని శాఖల అధికారులతో సంప్రదింపులు జరిపి గృహ, విద్యుత్తు, ఆర్అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్ తదితర అధికారులతో సమావేశమై ఆయన హౌసింగ్ రూటు మ్యాప్‌ను పరిశీలించారు. అన్ని విధాలా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. ఆ నాలుగు గ్రామాలను పునరావాస గ్రామాలకు తరలించి వీలైనంత త్వరగా ఇళ్లకు, భూములకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అనంతరం ఏపీఎండీసీ మోడల్‌స్కూల్లో విద్యార్థుల సైన్స్ ఫేర్‌ను పరిశీలించి విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించారు. అన్ని విధాలా పాఠశాల ఆదర్శంగా ఉందని ఆయన పాఠశాల పనితీరును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పీర్‌మున్నీ, ఎండీవో విజయారావు, సీపీఓ వెంకటరమణ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైకాపాకు రోజులు దగ్గరపడ్డాయి

### - టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

మదనపల్లె మార్చి 17, ప్రభాతవార్త:



వైకాపా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలతో విసిగి వేసారి పోతున్న రాష్ట్ర ప్రజలు ప్రభుత్వంపై పూర్తి స్థాయిలో వ్యతిరేకత చూపుతున్నారని రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సైకోలా వ్యవహరిసున్నారని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుతోనే వైకాపా పార్టీకి రోజులు దగ్గర పడ్డాయని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం తంబళ్లపల్లె నియోజకవర్గం ములకల చెరువు మండల కేంద్రంలో తంబళ్లపల్లె నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తెదేపా ఇన్‌ఛార్జి జి.శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో పాల్గొన్న లోకేష్ తెదేపా శ్రేణులనుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజల్లో చైతన్యం నింపేందుకు కుప్పం నియోజకవర్గంలో పాదయాత్ర మొదలు పెట్టి అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తూ 4వేల కి.మీ యువగళం పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీఎం పీఠం కోసం ప్రజలకు ఎన్నో అబద్దపు వాగ్దానాలు చేసిన జగన్ సీఎం అయ్యాక వాటిని పక్కన పెట్టి ప్రజలను మోసం చేశారన్నారు. ప్రజలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం రాష్ట్రంలో తాలిబన్ల పరిపాలన కొనసాగిస్తున్నట్లుందని తెలిపారు. సీఎం అయిన వారం రోజుల్లోనే ప్రభుత్వ ఉద్యోగుల సీపీఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా వాటి గురించి పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం నిషేధం అమలు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చి రాష్ట్రంలో ఎక్కడ చూసినా కల్తీ మద్యాన్ని అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఉన్న కార్పొరేషన్లు పూర్తిగా తొలగించి వారికి అన్యాయం చేయడం జరిగిందన్నారు. 45 సంవత్సరాలు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుపేదలకు పింఛను సరఫరా చేస్తానని హామీ ఇచ్చి ఇంత వరకు పట్టించుకోలేదన్నారు. ఉన్న పాఠశాలలను కూడా మూసివేస్తూ విదేశీ విద్య కూడా రద్దు చేసిన ఘనత జగన్‌కు దక్కిందన్నారు. ఎన్నికల ముందు రైతులు పండించిన పంటలను ప్రభుత్వం గిట్టుబాటు ధరతో కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చి వాటిని కొనుగోలు చేసే పనులు పక్కన పెట్టి రైతుల బోర్లకు మీటర్లు బిగించే పనులు చేస్తూ రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నట్లు తెలిపారు. రాయలసీమ బిడ్డనని చెప్పుకునే జగన్ హంద్రీనివా, గాలేరు కాలువ పనులను ఇంత వరకు పూర్తి చేయలేక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వివరించారు. ప్రతి సంవత్సరం నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తానని, అందుకు సంబంధించి ప్రతి సంవత్సరం ఉద్యోగాల క్యాలెండర్ను విడుదల చేస్తానని రాష్ట్రంలోని నిరుద్యోగులను నమ్మించి నాలుగు సంవత్సరాలు అయినా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఉన్న పరిశ్రమలను పక్క రాష్ట్రాలకు తరిమికొడుతూ రాష్ట్రంలో మరింత నిరుద్యోగిత పెంచుతూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వంపై ప్రశ్నించిన వారిపై పోలీసుల ద్వారా కేసులు పెట్టడం, గూండాల ద్వారా దాడులు చేయడం, భూ కబ్జాలు, ఇసుక దందాలు పెట్రేగిపోతున్నాయన్నారు. ప్రజల ధనాన్ని దోచుకుంటూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో కురబలకోట, అంగళ్లు ప్రాంతంలో పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూములు వందల ఎకరాలు, వేల కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారన్నారు. తంబళ్లపల్లె మల్లయ్యకొండ దేవాలయంలో ఉన్న మూల విగ్రహాన్ని ఏం చేశారు. అది ఎక్కడుందని ప్రశ్నించారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో శాసన సభ్యులు గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాల్సింది పోయి నియోజకవర్గంలో ఉన్న సంపదను దోచుకుంటున్నట్లు తెలిపారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో జరుగుతున్న అన్యాయాలపై తిరుగుబాటు చేసిన తంబళ్లపల్లె మండల వైకాపా జడ్పీటీసీ భర్త కొండ్రెడ్డిని జిల్లా బహిష్కరణకు గురి చేశారన్నారు. అన్ని హంగులున్న మదనపల్లిని జిల్లా కేంద్రంగా ప్రకటించాల్సి ఉండగా పెద్దిరెడ్డి కుటుంబం స్వలాభం కోసం మారుమూలున ఉన్న రాయచోటిని జిల్లా కేంద్రంలోకి మల్లించారన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లా కేంద్రంగా చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే హంద్రీనివా పనులు పూర్తి చేస్తామని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. అరాచక పాలన సాగిస్తున్న వైకాపా గద్దె దించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా మాజీ మంత్రి అమర్ నాథ్‌రెడ్డి, తంబళ్లపల్లె నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌ఛార్జి శంకర్ యాదవ్, టీడీపీ నాయకులు గంటా నరహరి, కొల్లు రవీంద్ర, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు గుత్తికొండ త్యాగరాజు, రాష్ట్ర తెలుగు మహిళా నాయకురాలు పర్వీన్ తాజ్, జడ్పీటీసీ కువైట్ శంకర్‌లు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఐఈవో

- ఇంటర్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పేపర్‌కు 549 మంది గైర్హాజరు
- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

రాయచోటి, మార్చి 17ప్రభాతవార్త:



ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి కృష్ణయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం ఇంటర్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పేపర్-1 పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి కృష్ణయ్య మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో మొత్తం 14085 మంది విద్యార్థులకు గాను 13535 మంది పరీక్ష రాశారు. ఇందులో ఒకరు మాల్ ప్రాక్టీస్, 549 మంది గైర్హాజరయ్యారన్నారు. ఇంటర్ పరీక్షలలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా విద్యార్థులకు అన్ని వసతులు ఏర్పాటు చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందని విద్యార్థులు ఉదయం 8.30 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు రాసి విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని పరీక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తిన కంట్రోల్ రూమ్ ఫిర్యాదు చేయాలన్నారు.



## 'లక్ష్మీ నరసింహస్వామి అభయారణ్యాన్ని టైగర్ కారిడార్‌గా చూడాలన్నదే మా లక్ష్యం

- రాజుకుంట, కోడూరు పరిధిలో మూడు చిరుత పులులు
- పలురకాల జంతువుల గుర్తింపు - అడవికి నిప్పు - మానవాళికి ముప్పు
- రేంజర్ ఆర్.నారాయణ



చిట్వేలి, మార్చి 17 ప్రభాతవార్త

'పెనుశిల లక్ష్మీనరసింహస్వామి అభయారణ్యాన్ని టైగర్ కారిడార్'గా చూడాలన్నదే అటవీశాఖ అధికారుల లక్ష్యమని చిట్వేలి రేంజ్ ఆఫీసర్ ఆర్.నారాయణ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం పాత్రికేయులతో చిట్వేలి ఫారెస్ట్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా అటవీశాఖ అధికారి వివేక్ అనుమతి మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 1997 సెప్టెంబరు 15 నుంచి జిఒ నంబరు 106 ప్రకారం కడప, నెల్లూరు ఇరు జిల్లాల పరిధిలోని 1038.35 చదరపు కిలోమీటర్లు మేర ఇస్తీర్ణాన్ని 'లక్ష్మీ నరసింహస్వామి అభయారణ్యంగా' గుర్తించడం జరిగిందని, సోమశిల వెనుక జలాల ప్రాజెక్టు మూలంగా అన్నిరకాల జంతువులకు స్థావరంగా ఇక్కడ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా టైగర్ కారిడార్‌ను గుర్తించేందుకు 'శ్రీశైలం టైగర్ ప్రాజెక్టు' వారి సహాయంతో రాజుకుంట, కొండూరు బీటు పరిధిలో ఫిబ్రవరి నెల 22వ తేది నుంచి 20 రోజుల పాటు పది పాయింట్లు వద్ద రెండు కెమెరాలు చొప్పున 20 కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. ఇందులో రాజుకుంట బీటు పరిధిలోని మల్లెమడుగు రాస్తా, వీరగంగమ్మగుడి వద్ద ఒక్కొక్కటి చొప్పున రెండు చిరుత పులులను, కొండూరు బీట్ ఏరిధిలో కొత్తూరు, పెర్లకుంట వద్ద ఒక చిరుత పులిని గుర్తించామని అంతేగాక నెమలి, కనుతులు, పందులు, ముళ్ల పందులు, కొండగొర్రె, ఎలుగు బంట్లు ఇలా పలు రకాల జంతువులను కెమెరాలు తసిన ఫొటోల్లో గుర్తించడం జరిగిందని, ఈ ప్రాజెక్టు మరో 20 రోజుల పాటు కొనసాగుతుందని అన్నారు. కాగా 'పులి'ని గుర్తించడం ప్రధాన మూలంగా ఈ ప్రాజెక్టు కొనసాగుతూ ఉందని అన్నారు. ఈ అభయారణ్యం 'ఎకో సైన్స్ జోన్'గా పరిగణించబడి ఉన్నదని, ఇందులో భాగంగా అటవీ అధికారుల అనుమతి లేనిదే ప్రవేశం లేదని, అడవి భూభాగం లోనికి రెండు కిలోమీటర్ల మేర దూరంగా ఉండాలని, అటవీ సమీపాన ప్రాజెక్టులు, ఎర్రచందనం తదితర పనులు నిషిద్ధమని ఆయన తెలిపారు. 'అడవికి నిప్పు మానవాళికి ముప్పు' అను సత్యాన్ని గుర్తించి ప్రజలందరూ తమకు సహకరించాలని కోరారు. హద్దులు మీరితే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. ఈ క్యాక్రమంలో చిట్వేలి ఎఫ్ఎస్ఓ శ్రీనివాసులు, కొండూరు ఎఫ్ఎస్ఓ ఎస్.సావిత్రి, రాజుకుంట, కొండూరు బీట్ ఆఫీసర్‌లు వెంకటసుబ్బమ్మ, కరిముల్లా బాష, కెవి సుబ్బయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేధించి లారీ కింద తోసి చంపిన నిందితుడు

### మహిళ మృతిపై వీడిన మిస్టరీ

### నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు



నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు.

బద్వేలు, మార్చి 17 ప్రభాతవార్త :

పట్టణంలోని నెల్లూరు రోడ్ ఇండియన్ పెట్రోల్ బంకు వద్ద లక్ష్మీ అనే మహిళ లారీ కింద పడి మృతిచెందిన విషయం విధితమే. ఈ విషయంపై బద్వేలు సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐలు వెంకట రమణ, శ్రీకాంత్ లు కేసు నమోదు చేసి ధర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలోని ఐలమ్మ కాలనీకి చెందిన లక్ష్మీ అనే మహిళ బట్టల దుకాణంలో పనిచేస్తూ పని ముగించుకొని ఇంటికి వెళుతుండగా ఆర్టీసి బస్టాండ్ సమీపంలో గోపవరం మండలం వల్లెరవారిపల్లె గ్రామానికి చెందిన వెల్తూరి చంద్రశేఖర్ అనే ఆకతాయి లక్ష్మీని వేదించాడు. వెంటనే లక్ష్మీ చంద్రశేఖర్‌ను కొట్టడం జరిగింది. దీంతో చంద్రశేఖర్ కూడా లక్ష్మీని పలుమార్లు కొట్టినట్లు తెలిసింది. అయితే లక్ష్మీ వేదించిన చంద్రశేఖర్‌ను ఏదో ఒకటి చేయాలనే ఉద్దేశ్యంతో భర్తకు, బంధువులకు ఫోన్ చేసి సమాచారాన్ని చేరవేసింది. చంద్రశేఖర్ సిద్దవటం రోడ్‌లోని చికెన్ అంగళ్ళ వద్ద నుండి లక్ష్మీని వేదించి శేఖర్ థియేటర్ వెనుక నుండి నెల్లూరు రోడ్‌లోని కృష్ణా కాంప్లెక్స్ వరకూ ఇరువురూ గొడవపడుతూ వెళ్ళారు. పెట్రోల్ బంకు సమీపానికి వెళ్ళగానే చంద్రశేఖర్ లక్ష్మీని కొట్టడమేగాక రోడ్డుపై వెళుతున్న లారీ కిందికి తోశాడు. వెంటనే ఈ సంఘటనలో లక్ష్మీ తల భాగం పూర్తిగా నుజ్జు నుజ్జు అయింది. దీంతో లక్ష్మీ తండ్రి ఫిర్యాదు మేరకు విచారణ ముమ్మరం చేసి చంద్రశేఖర్ అనే నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. కేసును చేదించిన పోలీసులను డిఎస్పీ వంశీధర్ గౌడ్ అభినందించినట్లు సీఐ తెలిపారు.

### ప్రభుత్వానికి ఉపాధ్యాయులకు వారధిగా పనిచేస్తా

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

కడప, మార్చి 17 ప్రభాతవార్త :



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన యం.వి. రామచంద్రారెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం, చిత్రంలో భార్య శ్రీదేవి, తనయుడు సుధీర్

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరచిన నన్ను ఆదరించి ఓటు వేసిన ప్రతి ఉపాధ్యాయునికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ఎం.వి. రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం కౌంటింగ్ అనంతరం కడపకు చేరుకున్న ఆయనకు సాయిబాబా విద్య సంస్థలు సిబ్బంది వైసిపి నాయకులు ఉపాధ్యాయులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణాసంచాలు కాల్చి స్వాతం పలికారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వానికి ఉపాధ్యాయులకు వారధిగా పనిచేస్తానని తెలిపారు. గతంలో ఉన్న ఎమ్మెల్సీలు ప్రభుత్వం దగ్గరికి సమస్యలు తీసుకోకుండా ప్రభుత్వానికి ఉపాధ్యాయులకు మధ్య వ్యత్యాసం పెరిగిందని తెలిపారు. ఇప్పుడు అలా కాకుండా ప్రత్యేకంగా నేనే ఉపాధ్యాయుల సమస్యలు తెలుసుకొని నేరుగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఉన్న సమస్యలను విడుదలవారీగా వారికి న్యాయం జరిగే వరకూ పనిచేస్తానని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మూడు జిల్లాలు తిరిగి అవకాశం వచ్చిందని అక్కడున్న సమస్యలు కొంతవరకు తెలుసుకున్నామని తెలిపారు. అటువంటి సమస్యలన్నీ ఉపాధ్యాయులందరూ నాపై పెట్టుకున్న నమ్మకాన్ని ఉమ్ము చేయకుండా అందరి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాడుతానని తెలిపారు ప్రైవేటు ప్రభుత్వ ఉద్యోగులకు సమస్యలపై కంకణం కట్టుకొని తీరుస్తానని తెలిపారు నా గెలుపుకు సహకరించిన ఉపాధ్యాయులు ప్రైవేటు ఉపాధ్యాయులు బంధుమిత్రులు అందరూ శ్రమించడం వల్ల నా విజయం సాధించాలని వీరందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఆయన అభిమానులు, అనుచరుల్లో ఆనందం వెల్లివిరిసింది. సంబరాలు చేసుకున్నారు. రామచంద్రారెడ్డికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, క్రిష్ణారెడ్డి, సాయిబాబా విద్య సంస్థ సిబ్బంది విద్యార్థులు ఉపాధ్యాయులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## తెదేపా నాయకుల సంబరాలు

కేవి.పల్లె, మార్చి 17 ప్రభాతవార్తః



తూర్పు రాయలసీమ తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ భారీ మెజారిటీ సాధించడంతో పీలేరు, కేవిపల్లె లో తెదేపా నాయకులు సంబరాలు జరుపు కున్నారు. ఈసందర్భంగా పీలేరు నాలుగురోడ్ల కూడలిలో బాణా సంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కేవి.పల్లెలో బానా సంచా పేల్చుతూ కేకు కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. ఈసందర్భంగా మండల తెదేపా అధ్యక్షురాలు గీతాంజలి మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల్లో తెదేపా విజయం సాధిస్తుందని చంద్రబాబునాయుడు తప్పక సీఎం అవుతారని అన్నారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షురాలు గీతమ్మ, రాజంపేట పార్లమెంటు కార్య నిర్వాహక కార్యదర్శి కుప్పం రవిచంద్రారెడ్డి, శివారెడ్డి, రెడ్డెప్పరెడ్డి, రాజ శేఖర్, శ్రీనాధ, ద్వారక, కష్ణయ్య, యర్రంరెడ్డి, బుజ్జిరెడ్డి, వెంకటేశ్వర రావు, ధనుంజయ పాల్గొన్నారు.

## సిద్దవటం ఎంపీడీవోగా ఫణి రాజకుమారి బాధ్యతలు స్వీకరణ

సిద్దవటం, మార్చి 17, ప్రభాతవార్త:



సిద్దవటం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎంపీడీవోగా ఫణి రాజ కుమారి శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చారు. సిద్దవటం ఎంపీడీవోగా పని చేస్తున్న మాచుపల్లి ప్రతాప్ పదోన్నతిపై అన్నమయ్య జిల్లా రాజంపేట ఏపీడీగా బదిలీ కావడంతో సిద్దవటం ఈఓ పీఆర్డీ పలిరాంసింగ్ ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించారు. సింహాద్రిపురం ఎంపీడీవో కార్యాలయంలో ఏవోగా పని చేస్తున్న ఫణి రాజ కుమారి పదోన్నతిపై బదిలీ అయ్యి సిద్దవటం మండలం ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో సిద్దవటంలోనే ఏవోగా పని చేసి పదోన్నతిపై తిరిగి సిద్దవటం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎంపీడీవోగా రావడం సంతోషం గా ఉందని సిద్దవటంలో ఏవోగా పని చేసిన అనుభవంతో మండలంలోని అన్ని ప్రాంతాల గురించి అవగాహన కలిగి ఉండడం, అందరి సహకారంతో మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## అమృత్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు టెండర్లు ఆహ్వానం

### – జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ వెల్లడి

కడప క్రైం, మార్చి 17, ప్రభాతవార్త:



జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో 2018 నుంచి నిర్వహిస్తున్న అమృత్ ఫుడ్ కోర్టును పోలీసు లైన్‌లోని పెట్రోలు బంకు కుడి పక్కన ఉన్న జిల్లా పోలీసు శాఖకు చెందిన ఖాళీ స్థలంలోకి మార్చ నున్నట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఒక ప్రకటనలో తెలిపారు సదరు ఖాళీ స్థలంలో వారే స్వయంగా అభివృద్ధి చేసుకొని ఖాళీ స్థలానికి నెల వారీ అద్దె ప్రాతిపదికన అమృత్ ఫుడ్ కోర్టును ఏర్పాటు చేసుకొని నడుపుకొనుటకు ఆసక్తి ఉన్న వారి నుం చి సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ నెల 1వ తేదీ నుంచి 2024 మార్చి నెల 31 వరకు అవగాహనా ఒప్పందం కొరకు ఆసక్తి కలిగిన వారు టెండర్లలో పాల్గొనవచ్చన్నారు. ఈనెల 18వ తేదీ ఉదయం 10 గంటల నుంచి ఈ నెల 23వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నగరంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన టెండరు బాక్సులో తమ సీల్డ్ టెండర్ల ను దాఖలు చేయవచ్చని పేర్కొన్నారు. అమృత్ ఫుడ్ కోర్టును ఏర్పాటు చేసుకునేందుకు ఎవరైనా ఎక్కువ మొత్తానికి (ఒక నెల బాడుగ) టెండరు దాఖలు చేసిన వారికి జిల్లా పోలీసు శాఖతో తగి అవగాహన ఒప్పందం (ఎంఒయూ) కుదుర్చుకున్న అనంతరం సదరు ఖాళీ ప్రదేశాన్ని అప్పగిస్తామని ఎస్పీ తెలిపారు.

## రేషన్ బియ్యం అందలేదని ఫిర్యాదు

దువ్వూరు, మార్చి 17, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన దువ్వూరులోని అశోక్‌నగర్ వీధికి చెందిన కొందరికి ఈ నెల 18 వస్తున్నా రేషన్ బియ్యం అంద లేదని శుక్రవారం స్థానిక తహసీల్దారు రమాకుమారికి ఫిర్యాదు చేశారు. ప్రతి నెలా ఇంటి వద్దకే బియ్యం వాహనం వచ్చేదని అయితే ఈనెల ఇంత వరకు రాలేదని అందుకు ఫిర్యాదు చేస్తున్నామన్నారు. తాము రేషన్ బియ్యంతోనే జీవనం సాగిస్తున్నామన్నారు. ఈ విషయంపై తహసీల్దారు మాట్లాడుతూ రెవె న్యూ సిబ్బందితో విచారించి రేషన్‌కార్డుదారులకు బియ్యం అందజేస్తామన్నారు.

## మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

### 15 మద్యం బాటిళ్ళు స్వాధీనం

కాశినాయన, మార్చి 17 ప్రభాతవార్త :



మండలంలోని గొంటువారిపల్లె గ్రామానికి చెందిన వేములకోట పీరా అనే వ్యక్తి అనుమతి లేకుండా అక్రమ మద్యం అమ్ముతుండగా అతని దగ్గరి నుండి 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసి బద్వేలు కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్ఐ హరి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ హరి ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో అక్రమంగా మద్యం విక్రయాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని, మద్యం అక్రమంగా విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే 9121100660 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఈ సందర్భంగా తెలిపారు.

## బడ్జెట్‌లో విద్యారంగానికి తక్కువ నిధులు

### టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్

నందలూరు, మార్చి 17 ప్రభాతవార్త



రాష్ట్ర బడ్జెట్ 2022-23 సంవత్స రానికి గాను విద్యారంగానికి గత సంవత్స రంకన్నా తక్కువ నిధులు కేటాయించడం దారుణమని తెలుగునాడు టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అన్నారు. నందలూరు తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ పభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యా రంగానికి 10.6 శాతం నిధులు కేటాయించిందని, గత సంవత్సరంతో పోల్చితే 0.2 శాతం తక్కువ అన్నారు. నాడు - నేడుతో వేలాది తరగతి గదులు నిర్మిస్తామని చెబు తున్నా గత సంవత్సం లాగానే ఈ సంవత్సరం కూడా 3500 కోట్లు మాత్రమే కేటాయించడం ద్వారా అదనపు తరగతి గదులు పూర్తి అవు తాయా అనే అనుమానం కలుగుతుందన్నారు. ఉన్నత విద్యారంగానికి సంబం ధించి గతంలో 7.8 శాతం నిధులు కేటాయించగా ప్రస్తుత బడ్జెట్‌లో 7.3 శాతం మాత్రమే నిధులు కేటాయించడం విడ్డూరంగా ఉందన్నారు. విద్యారంగం మొత్తాని న్ని ప్రభుత్వమే నిర్వహించేలా బాధ్యత తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నరేష్, రాము పాల్గొన్నారు.

## డెంగ్యూపై అప్రమత్తంగా ఉండాలి

### – కమ్యూనిటీ హెల్త్ అధికారి నిర్మల

కాశినాయన, మార్చి 17 ప్రభాతవార్త



మండలంలోని కొత్త ఉప్పలూరు గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ కేసు వచ్చి నందున వైద్య సిబ్బంది వచ్చి ఆ గ్రామంలోని 112 నివాసాలలో లార్వా సర్వే నిర్వహించారు. ప్రతి ఇంటిలో డ్రై డే ఫ్రై డే కార్యక్రమంలో భాగంగా నీటి తొట్లల్లో అబేట్ ద్రావణం వేసి శుభ్రం చేయించినట్లు కమ్యూనిటీ హెల్త్ అధికారి నిర్మల తెలిపారు. ఉప్పలూరు గ్రామంలో అపరిశుభ్ర ప్రదేశాలలో బ్లీచింగ్, సున్నం చల్లించినట్లు ఈ సందర్భంగా వారు తెలియజేశారు. గ్రామంలో జ్వరం, జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పులు ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. డెంగ్యూ జ్వరం బారిన పడిన సుబ్బరాయుడు అనే వ్యక్తి ప్రస్తుతం కర్నూల్ కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఆ గ్రామాన్ని వైద్య సిబ్బంది వెళ్ళి సందర్శించి 112 నివాసాలకు గాను 10 నివాస గృహాలలో లార్వా ఉన్నట్లు మండల ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్బరాయుడు తెలిపారు. గ్రామాలలో నీటి నిల్వ ఉన్న అపరిశుభ్ర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలను అప్రమత్తం చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ రెండవ రోజు పాదయాత్ర

పెద్దతిప్ప సముద్రం, మార్చి 17, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగలం పాద యాత్ర అన్నమయ్య జిల్లాలోని తం బళ్లపల్లి నియోజకవర్గం లోని పెద్ద తిప్ప సముద్రం మండలం లోనికి తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో రెండవ రోజున తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు. అభిమానులు. యువతి యువకులు. ప్రజలు నారా లోకేష్‌కు అడుగడుగునా ప్రజల నీరాజ నాల నడుమ రెండు రోజులు పాటు ఘనంగా సాగింది. శుక్రవారం కమ్మవారి పల్లి విడిది తర్వాత ఉదయం పులికల్లు మీదగా మొలకల చెరువుకు పాదయాత్ర సాగింది. లోకేష్ చేస్తున్న పాదయాత్రలో తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్. చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు నాని. టిడిపి మండల కన్వీనర్ ఆనంద్ రెడ్డి. మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి.సీనియర్ నాయ కులు కట్ట సురేంద్ర నాయుడు. కట్ట వెంకటరమణ. మండల కార్యదర్శి శివా నంద. మాజీ జెడ్పిటిసి ఈశ్వరప్ప. కార్య నిర్వాహక కార్యదర్శి మస్తాన్.టిడిపి యువకులు మనోజ్ కుమార్ రెడ్డి. శ్రీనివాసులు. సుధాకర. మాజీ ఎంపీటీసీ చిన్న. రామాంజి. ఆదినారాయణ.వినోద్.రమేష్ బాబు తంబళ్లపల్లి అసెంబ్లీ పోల్ కోఆర్డినేటర్ కుడుము శ్రీనివాసులు. దేవరింటి కుమార్. మొట్టుకు శివ. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల వాడకంపై అవగాహన

పులివెందుల, మార్చి 17, ప్రభాతవార్త




అంతర్జాతీయ చిరుధాన్యాల దినోత్సవం సందర్భంగా పులివెందుల పట్టణంలోని ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాల ప్రిన్సిపల్ సర్దార్ బేగ్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలు తిందాం.. చిరకాలం ఆరోగ్యంగా ఉందాం అంటూ ర్యాలీలో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏడుకొండలు, అరుణ, రాజశేఖర్, రామిరెడ్డి, స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, నేత్రనిధి టెక్నీషియన్ హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

పులివెందుల రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక ంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో భాగంగా పారిశుద్ధ్య, ఘన వ్యర్థాల నిర్వహణ, సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ, సెప్టిక్ ట్యాక్ శుభ్రత, పలు విభాగాల కింద కృషి చేస్తున్న వివిధ కేటగిరిల మహిళలు అవార్డు కోసం దరఖాసు్త చేసుకోవాలని కమీషనరు నరసింహారెడ్డి సూచించారు. అర్హులైన వారు ఈనెల 22వ తేదీలోగా మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీధర్, శానిటరీ సెక్రెటరీలు, ఎన్జీవోలు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలలో ఆదాయాన్ని పెంచుకోవాలి

రాజుపాళెం, మార్చి17, ప్రభాతవార్త.



ప్రతి పంచాయతీలో ఆదాయ వనరులను గుర్తించి పంచా యతీల ఆదాయాన్ని పెంచుకోవాలని డిఎల్‌పిఓ విజయ భాస్కర్, డిఎల్ డిఓ సుబ్రమణ్యంతెలిపారు. మండల పరిధిలోని కొర్రపాడు, వెలవలి, ఎరోపాళెం, గాదె గూడూరు, రాజుపాలెం పంచా యతీలలోని గ్రామ సచివాలయాలను శుక్రవారం డిఎల్ పిఓ, డిఎల్‌డిఓలు పరిశీ లించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి గ్రామా లలో ఆదాయంను పెంచుకోవాలని తెలిపారు. మౌలిక వసతులు కల్పించటం, పారిశుద్యం, తాగునీరు, వీధిదీపాలు నిర్వహణ సక్రమంగా ఉండాలని తెలిపారు. సచివాలయాలలో రికార్డుల నిర్వహణ, ప్రజా సేవా కార్యక్రమాలు నిబంధనలకు లోబడి పని చేయాలని తెలిపారు. సచివాలయ కార్యదర్శులకు, అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సయ్యద్‌హుస్సేన్షా, ఇఓపిఆర్డీ షాకీర్ ఆలీఖాన్ పాల్గొన్నారు.

## పరీక్షా సామగ్రి పంపిణీ

దువ్వూరు, మార్చి 17, ప్రభాతవార్త:



పుల్లారెడ్డిపేటలోని శ్రీకస్తూర్బా బాలి కల విద్యాలయంలోని పదో తరగతి విద్యార్థినిలకు అవసరమైన పరీక్ష సామగ్రి ని మాజీ ఎంపీపీ జెర్రి నడిపి ఓబయ్య పంపిణీ చేశారు. ఈ పరీక్ష సామగ్రిని దువ్వూరులోని కాశినాయన ట్రేడర్స్ యజమాని కె.నాగిరెడ్డి పరీక్షలకు అవసర మైన అట్ట, పెన్నులు, పెన్సిళ్ల తదితర వాటిని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించా లన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి మల్లేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానంపై అవగాహన

చిన్నమండెం, మార్చి 17ప్రభాతవార్త:



మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రంగస్వామి శుక్రవారం బూత్ స్థాయి అధికారులకు మీటింగ్ నిర్వహించి ఫారం- 6బి ఓటరు కార్డుకు ఆధార్‌కార్డు అనుసంధానం చేయు విషయంపై తగు సూచనలు, సలహాలు ఇచ్చి అవగాహన కల్పించారు. మండలంలో మిగిలిన ఓటరుకు ఆధార్ అనుసంధానం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీరాములు నాయక్, రాయచోటి తహశీల్దార్ హేమంత్‌కుమార్, డిటి శ్రీధర్‌రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ సీతారాం, బిఎల్‌వోలు సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన జాతీయస్థాయి సాంకేతిక సదస్సు

పులివెందుల, మార్చి 17, ప్రభాతవార్త :




పులివెందులలోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో మూడు రోజులుగా జరిగిన ఫేసర్ 2కే23 జాతీయస్థాయి సాంకేతిక సదస్సు శుక్రవారంతో ముగిసింది. స్కాడా అనే అంశంపై, డిజైన్ ఆఫ్ ఎలక్ట్రికల్ వెహికల్ యూజింగ్ మ్యాట్ లాంబ్ అనే అంశాలపై ఐటీఐ కడప లోకల్ సెంటర్ సహకారంతో రెండు అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. సదస్సు లకు ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వసుంధర, గౌరవ అతిథులుగా ప్రొఫెసర్ ఎన్.వైశాలి, డాక్టర్ డి.ఆర్.శ్రీనివాసం పాల్గొన్నారు.

## వనంపులలో పంట కోత ప్రయోగం

బద్వేలు రూరల్, మార్చి 17 ప్రభాతవార్త :



బద్వేలు మండల పరిధిలోని వనంపుల గ్రామంలో వరిపంట పై వ్యవసాయ విస్తరణాధికారి ఓబయ్య, గ్రామ ఉద్యాన సహాయకులు సంగీత ఇన్సురెన్స్ ప్రతినిధి సంపత్ ఆధ్వర్యంలో పంటకోత ప్రయోగం నిర్వహించడం జరిగింది. ఈ ప్రయోగంలో పొలంలో నిర్ణయించిన ఏరియాలో 5 మీటర్ల పొడవు, 5 మీటర్ల వెడల్పులో పంట కోసి మార్పిడి చేయగా వచ్చిన ధాన్యాన్ని తూకం వేయగా 18 కిలోల 500 గ్రాములు వచ్చినట్లు వారు నిర్ధారించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో వచ్చే దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయని పలువురు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పాత బకాయిలకు వడ్డీ మాఫీ

కమలాపురం, మార్చి 17, ప్రభాతవార్త:

కమలాపురం నగర పంచాయతీ పరిధిలో ఉన్న ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్ను తదితర బకాయిలను వడ్డీ లేకుండా చెల్లించేందుకు ఏపీ ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు నగర పంచాయతీ కమిషనర్ తెలిపారు. వీటికి సంబంధించి ప్రభుత్వం తాజాగా ప్రత్యేకించి ఒక జీవోను విడుదల చేసింది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని ప్రభుత్వం తెలియజేసింది. ఇది వరకు కోవిడ్ లాంటి వివిధ కారణాల వల్ల మున్సిపాలిటీలలో పన్నులు చెల్లించని వినియోగదారులకు ప్రభుత్వం జరిమానా లేకుండా బకాయిలను చెల్లించేందుకు అవకాశం కల్పించినట్లు నగర పంచాయతీ కమిషనర్ తెలిపారు. కావునా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వైద్య, ఆరోగ్య,మరియు కుటుంబ సంక్షేమ

## అధిక ప్రాధాన్యత



కడప, వైవీయూ, మార్చి 17 ప్రభాతవార్త :

వైద్య, ఆరోగ్య, మరియు కుటుంబ సంక్షేమ అధిక ప్రాధాన్యత రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ లో ఎక్కువగా వైద్య, ఆరోగ్యం లతో పాటు ఎక్కువ సంక్షేమ పథకాలకు వ్యవసాయం రంగాలకు అధిక ప్రాధాన్యత కేటయించిడం మంచి పరిణామనా ఆర్థిక శాఖ విశ్లేషకులు, డా.రమేష్ పిచ్చాయ్ తెలిపారు. అయినప్పటికీ నిరుద్యోగులకు ఒకరకంగా ఇది నిరాశ పరిచినట్లే చెప్పవచ్చును. నూతన ఉద్యోగ నియామకాలు మీద బడ్జెట్ లో ప్రస్తావన లేక పోవడం బాధాకరం. రోజుకు పెరుగుతున్న మానవ వనరుల దృష్టిలో పెట్టుకొని సంబంధించిన ఉద్యోగ నియామకాలు జరిగితే మానవ వనరులు సుస్థిరంగా అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మార్పునకు రంగం సిద్ధం

రాజంపేట అర్బన్, మార్చి 17 ప్రభాతవార్త

ఆర్ఎస్ రోడ్డులో ఉన్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తరలించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు కార్యాలయాన్ని ఖాళీ చేస్తున్నట్లు యజమానికి నోటీసు ద్వారా సమాచారం అందజేశారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఇరకుగా ఉందని, ప్రజలకు అసౌకర్యంగా ఉందని, వేరేచోటికి తరలించాలని ముఖ్య నేతల ద్వారా ప్రయత్నాలు జరిగినట్లు తెలిసింది. ఈ మేరకు జిల్లా రిజిస్ట్రార్ మునిశంకరయ్య గత వారం కార్యాలయానికి వచ్చినట్లు సమాచారం. నియోజకవర్గ ముఖ్యనేత భవనాన్ని పరిశీలించినట్లు తెలిసింది. పంచాయతిరాజ్‌శాఖ కార్యాలయం పక్కనే ఉన్న భవనంలోకి తరలించేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది. ఈ మేరకు ఈ భవనాన్ని రీమోడలింగ్ చేస్తున్నారు. కార్యాలయం తరలింపు ఖాయ మైంది. ఈ మేరకు శుక్రవారం అధికారికంగా ఖాళీ చేసేందుకు నోటీసు కూడా జారీ చేసినట్లు తెలుస్తోంది.

## రేపు గంగమ్మ తల్లికి ముద్దలు

కమలాపురం, మార్చి 17, ప్రభాతవార్త:

కమలాపురం పట్టణంలోని మార్కెట్ వీధిలో వెలసిన శ్రీశ్రీ గంగమ్మ తల్లి దేవాలయం వద్ద ఆదివారం ముద్దలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం తెల్లవారుజామునుంచే భక్తులు పూజా కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని గంగమ్మ తల్లి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## వాసవీ క్లబ్ మాజీ అధ్యక్షులు వెంకటసుబ్బయ్యకు బెస్ట్ అవార్డు

బద్వేలు అర్బన్, మార్చి 17 ప్రభాతవార్త :

బద్వేలు పట్టణంలో నిరు పేద ఆర్యవైశ్యులకు దాతల సహ కారంతో 2019 సంవత్సరంలో వాసవీ క్లబ్ అధ్యక్ష లుగా ఉన్నటువంటి చాటకొండు వెంకట సుబ్బయ్య సేవలను గుర్తించి వారికి వాసవీ క్లబ్ గవర్నర్ తల్లం సుధాకర్ చేతుల మీదుగా బెస్ట్ అవార్డు అందజేయడంతో పాటు వారి సేవలను అభినందించారు. వారితో పాటు వనిత క్లబ్ అధ్యక్షులను కూడా అభినందించారు. అనంతరం వాసవీ క్లబ్ జిల్లా గవర్నర్ తల్లం సుధాకర్ మాట్లాడుతూ 2019వ సంవత్సరంలో వాసవీ క్లబ్, వనిత క్లబ్ అధ్యక్షులగా పనిచేసిన బద్వేలు వాసులు జిల్లా స్థాయిలో ఎక్కడా లేని విధంగా పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినవారిగా నిలిచారన్నారు. అటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమాజంలో నిరుపేద ఆర్యవైశ్యులకు చేయూతనిచ్చే లక్ష్యంతో కృషి చేయాలన్నారు. అనంతరం వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ వికెఎస్‌వి ఛైర్మెన్ కె.వి.సుబ్బారావు ఆధ్వర్యంలో అక్టోబర్ 24వ తేదీన మృతిచెందిన తిరువీధి సరస్వతమ్మ కుటుంబ సభ్యులకు వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ తల్లం సుధాకర్ చేతుల మీదుగా 1,07,600 రూపాయలు వికెఎస్‌వి చెక్కును వారి కుమారుడు తిరువీధి ప్రసాద్‌కు అందజేశారు. అనంతరం వాసవీ క్లబ్ జిల్లా గవర్నర్ తల్లం సుధాకర్ చేతుల మీదుగా డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ పలువురికి విప్రో బుక్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ క్యాబినెట్ జిల్లా జాయింట్ ట్రెజరర్ వైభవ్ ప్రసాద్, వాసవీ క్లబ్ అధ్యక్షులు చిందుకూరి శివ కుమార్, సెక్రటరి యాదాళ్ళ పవన్, ట్రెజరర్ పెసల సుధాకర్, వనిత క్లబ్ అధ్యక్షురాలు రాధిక, ట్రెజరర్ పెసల శ్రీవాణి, వనిత క్లబ్ మాజీ అధ్యక్షురాలు తిరువీధి సుజాతతో పాటు పలువురు వాసవీ, వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# తెలుగువారు గర్వించదగ్గ రచయిత్రి మొల్ల

## వైవియు ఉపకులపతి ఆచార్య జింక రంగ జనార్ధన్

కడప, వైవీయూ, మార్చి 17, ప్రభాతవార్త :




ఏడు వందల ఏళ్ల కిందటే రామాయణాన్ని తెలుగు వారందరికి అర్థమయ్యేలా రచించిన కవయిత్రి మొల్ల మన జిల్లా వాసి కావడం మనందరికి గర్వకారణమని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రంగ జనార్ధన్ అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం, మొల్ల సాహితీపీఠం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం"కవయిత్రి మొల్ల సప్తశత జయంతి సభ " ఆర్ట్స్ బ్లాక్, వై.వి.యు. ప్రాంగణం లోని ఆర్ట్స్ బ్లాక్ సెమినార్ హాల్లో నిర్వహించారు. తెలుగు శాఖ ఆచార్యులు డా.ఎన్.ఈశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగిన సభ కు ముఖ్య అతిథి గా హాజరయిన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జింక రంగజనార్దన ప్రసంగిస్తూ కవయిత్రి మొల్ల రచించిన రామాయణం సుకుమార సరళ రచనగా అభివర్ణించారు. ప్రతి ఏటా మొల్ల జయంతిని విశ్వవిద్యాలయం అధికారికంగా నిర్వహిస్తుందని ప్రకటించారు. మొల్ల రచనలు సాహిత్యం గురించి తెలుసుకోవడంతో పాటు ప్రజల వద్దకు తీసుకెళ్లాలన్నారు. ప్రత్యేక అతిథిగా హాజరైన కుల సచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మొల్ల జయంతికి నిధులు ఇచ్చే అధికారికంగా నిర్వహించారని తెలిపారు. సహజంగా ఇతిహాసాలలో భక్తి , కారుణ్య రసం కనిపిస్తుందని కానీ మొల్ల రామాయణంలో నవరసాలు కనిపిస్తాయి అన్నారు.24 వేల శ్లోకాల రామాయణం 845 కంద పద్యాలతో వర్ణించిన తీరు అద్భుతం అన్నారు. మల్ల విస్తృత ప్రచారం కల్పిస్తున్న మొల్ల సాహితీ పీఠం అధ్యక్షులు గానుగపెంట హనుమంతరావు కృషి కొనియాడదగినదన్నారు. డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ ఆచార్య టి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాష ఉన్నంతకాలం మొల్ల జనం లో జీవించి ఉంటారని చెప్పారు. తెలుగు శాఖ ఆచార్యులు ఎన్ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తేనె రుచిల మొల్ల రామాయణం ఉంటుందన్నారు.మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపకులు గానుగపెంట హనుమంతరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం కవయిత్రి మొల్ల జయంతిని అధికారికంగా నిర్వహించ తలపెట్టడం పట్ల వై వి యు వి సి, రిజిస్ట్రార్లకు కృతజ్ఞతలు తెలిపారు. మొల్ల పేరుతో ఒక సమావేశ మందిరం ప్రారంభించడం ముదావహమన్నారు. తిరుపతి శతావధాని, డా? ఆముదాల మురళి మాట్లాడుతూ మహిళలకి ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పుడు ఒక మహిళ రామాయణాన్ని రచించడం గొప్ప ముందడుగు అన్నారు. ఆమె ఆత్మవిశ్వాసం, అద్భుతమైన రచనా పటిమ తో రామాయణ రచన చేశారన్నారు.1440 మార్చి 13వ తేదీన కవయిత్రి మొల్ల జన్మించినట్లు కేంద్ర ప్రభుత్వం గుర్తించి ఆమె పేరుతో స్టాంపును విడుదల చేయడం గొప్ప పరిణామన్నారు. కవులు కవయిత్రులు కావాలంటే పుస్తకాలను అత్యంత ఇష్టంగా చదవాలన్నారు. పోతనకు ఎలాంటి వ్యక్తిత్వం ఉంటుందో కవయిత్రి మొల్లకు కూడా అలాంటి వ్యక్తిత్వమే ఉందన్నారు. మొల్ల కావ్యంలోని 871 పద్యాలలో 220 పద్యాలు కథకు సంబంధించినవి, మిగిలినవి అద్భుత వర్ణం కలిగినవని వివరించారు. కార్యక్రమంలో అతిథులను విశ్వవిద్యాలయం పక్షాన ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమానికి అతిథులను తెలుగు శాఖ ఆచార్యులు డాక్టర్ పి రమాదేవి ఆహ్వానించగా పరిశోధక విద్యార్థి వెంకటయ్య ముగింపు వచనాలు పలికారు. కార్యక్రమంలో తెలుగు శాఖ అధిపతి ఆచార్య పార్వతి, సహా ఆచార్యులు డా యం యం వినోదిని, లలిత కళల శాఖ ఆచార్యులు మూల మల్లికార్జునరెడ్డి, మొల్ల సాహితీ పీఠం ప్రతినిధి పార్వతి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. కవయిత్రి మొల్ల పేరును నిత్యం గుర్తుంచుకునేలా యోగి వేమన విశ్వవిద్యాలయం ఆర్ట్స్ బ్లాక్ లో సమావేశ మందిరాన్ని ఉపకులపతి ఆచార్య రంగ జనార్ధన్, కుల సచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య తో కలిసి ప్రారంభించారు. మొల్ల పేరుతో సమావేశ మందిరం ఏర్పాటు పట్ల సాహితీ అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, POORNA CHANDRA OBINENI, Son of Papaiah Obineni, date of birth 30/04/1988, resident of 2/6d, Bhakarapuram Kothappali, Thimmayapalem, YSR District 516104, Andhra pradesh. The original SSC certificate bearing Roll No:0435299 was issued to me by Board of Secondary Education, Andhra Pradesh, has misspelt of my surname as OBINETI instead of correct name OBINENI. I am in need for a correction of my surname of the said certificate for which purpose I am hereby making this declaration as requiredvide affidavit dated 15/03/2023 sworn before notary N. Balaji,Chitvel.
(Ro.No.58787)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి గెలుపు

### మదనపల్లెలో సంబరాలు జరిపిన నాయకులు



**మదనపల్లె, మార్చి 17 ప్రభాతవార్త :** చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు పట్టభద్రులకు సంబంధించి జరిగిన ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ చౌదరి గెలిపొందారు. శుక్రవారం చిత్తూరులో నిర్వ హించిన ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌లో టిడిపి అభ్యర్థి గెలిపొందినట్లు చిత్తూరు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఓ ప్రకటనలో తెలిపారు. మూడు జిల్లాలకు సంబంధించి 22మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. పోలింగ్‌లో 2,69,339 పట్టభద్రులు ఓటుహక్కును వినియోగించుకొన్నారు. వీటిలో 20, 979 ఓట్లు చెల్లని ఓట్లుగా మిగిలాయి. టిడిపి అభ్యర్థికి 1,12,514 ఓట్లు పోల్ కాగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి 85, 255 ఓట్లు పోల్ అయ్యాయి. 27,262ఓట్లు మెజార్టీతో టిడిపి అభ్యర్థి గెలిపొందారు. టిడిపి అభ్యర్థి గెలుపుపై మదనపల్లె పట్టణంలో టిడిపి నాయకులు బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకొన్నారు. ఈ ఎన్నికే 2024 సాధారణ ఎన్నికలకు నాంధి అని తెలిపారు. సంబరాల్లో టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.ఎ. మస్తాన్, మాజీ సర్పంచ్ పఠాన్‌ఖాదర్‌ఖాన్, ఖాజా, ఆర్‌కె.రామక్రిష్ణ, సోమశేఖర్, రాటకొండ మధుబాబు, సోఆప్ శీనా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత బకాయిల వడ్డీమాఫీ

### మున్సిపల్ కమిషనర్ ప్రమీళ



**మదనపల్లె, మార్చి 17 ప్రభాతవార్త :** మున్సిపల్ ఆస్థిపన్నుకు సంబంధించి పట్టణ ప్రజలు వన్‌టైమ్ సెటిల్‌మెం టు చెల్లింపు విధానంలో పాత బకాయిల వడ్డీమాఫీని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ప్రమీళ తెలిపారు. శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఆస్థిపన్ను చెల్లింపుల్లో బకాయిలకు సంబంధించి ప్రభుత్వం వడ్డీ మాఫీని ప్రకటించిందన్నారు. పట్టణంలో ఎన్నో ఏళ్ళుగా బకాయిలు ఉన్న ఇంటి యజమానులు, షాపురూపుల యజమానులు, ఇతర భవన యజమానులు వడ్డీమాఫీ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 31లోపు వడ్డీ మాఫీ విధానం అమలులో ఉంటుందన్నారు. పట్టణంలో 8546 అసిసెమెంట్లుకు సంబంధించి పాతబకాయిలు ఉన్నట్లు గుర్తించామన్నారు. పట్టణంలో సుమారు రూ.6,50కోట్లు పాత బకాయిలు ఉన్నాయన్నారు.

## వెలుగు ప్రత్యేక పాఠశాలలో వైద్యశిబిరం




**మదనపల్లె, మార్చి 17 ప్రభాతవార్త :**

పట్టణ సమీపంలోని కోళ్ళబైలు పంచాయితీ అమ్మచెరువు మిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాల, వృద్ధాశ్రమంలో శుక్రవారం నేషనల్ ఓరల్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. మదనపల్లె ఏరియా ఆసు పత్రి దంత వైద్యరాలు ఆశాన్ బేగం, బి.కొత్తకోట పిహెచ్‌సి వైద్యరాలు దుర్గాదేవిలు హెల్త్‌క్యాంపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ నేషనల్ ఓరల్ హెల్త్‌డే మార్చి 20వ తేది అని దీనికి సంబంధించి వారమంతా ఈ క్యాంపును నిర్వహిస్తున్నా మన్నారు. వెలుగుస్కూల్‌లో నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు రెండు సార్లు దంతాలను శుభ్రం చేసుకోవాలన్నారు. 100మంది దివ్యాంగులకు, 50మంది వృద్దులకు దంత పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఎం.ఉదయమోహన్‌రెడ్డి, కన్వీ నర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, ఆశావర్కర్ రెడ్డికుమారి, మెర్సీగ్రేసి పాల్గొన్నారు.

## ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం



**మదనపల్లె, మార్చి 17 ప్రభాతవార్త :**

పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం లయన్స్‌క్లబ్ ఆధ్వ ర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు అప్పినపల్లి భాస్కరాచారి పరిరక్షణలో ఈ శిభిరం జరిగింది. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు భాస్కరాచారిలు మాట్లాడుతూ విద్యార్థులకు రక్తదానం, ఆవశ్యకథ,సేవాబావం, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని కాపాడడం వంటి అంశాలను వివరించారు. విద్యార్థులు, అధ్యాపకులు కలసి 117మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లెడ్‌బ్యాంక్ డాక్టర్ అమరావతి, లయన్ బాబులాల్, ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్‌బాబు, ప్రోగ్రామ్ ఆఫీసర్ అరుణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## తెదేపా ఎమ్మెల్సీ గెలుపు శుభసూచకం



**పీలేరు, మార్చి 17 ప్రభాతవార్తః** తెదేపా మద్దతు దారుతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కంచెర్ల శ్రీకాంత్ 20వేలు పైచిలుకు ఓట్లతో గెలుపొందడం 2024 ఎన్నికలలో తెదేపా గెలుపుకు నాంది పలకడమేనని పార్టీ గెలుపు శుభ సూచకం అని రాష్ట్రమైనారిటీ నాయకులు ఎస్.ఎ. హనీఫ్ తెలిపారు. ఈ సందర్బంగ ఆయన మాట్లాడుతూ కలికిరి నాలుగు రోడ్ల కూడలిలో టపాకాయలు పేల్చుతూ పండుగ జరుపుకున్నట్లు ఆయన అన్నారు. రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి కిశోర్‌కుమార్‌రెడ్డి అధ్యక్ష తన పీలేరు నియోజకవర్గంలో అత్యధికంగా మైనారిటీల పట్టభద్రులు ఓటు హక్కు వినియోగంచుకోవడంకు కషిచేశామని మేధావులు, పట్ట భద్రులు తెదేపా ముందుకు నడిపించాలని భావించి కంచెర్ల శ్రీకాంత్ గెలుపు 2024లో కూడా తెదేపా విజయం ఖాయమని తెలుస్తోందన్నారు.

## సమస్యలు తెలుసుకుంటున్న సర్పంచి

**పీలేరు, మార్చి 17 ప్రభాతవార్తః**



పట్టణంలోని మదనపల్లె క్రాసురోడ్డులోని దర్గా ఎదురుగా ఉన్న వాటర్ ప్లాంటు నందు మంచి నీరు సమద్దిగా వస్తున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసు కున్నారు. పాతబస్టాండు, కామాటం పల్లె నందు గల మినరల్ వాటర్‌ను ప్లాంటులను పరిశీలించారు. అనంతరం మదనపల్లె, చిత్తూరు, కడప, రోడ్డు మార్గాలలో డ్రైనేజీ పరిశీలించారు. అనంతరం అండర్-19 బ్యాడ్మింటన్ పోటీలలో చిత్తూరు జిల్లా తరఫున ఆడేందుకు వెళ్లిన క్రీడాకారులకు టీషర్టులను అందజేసినట్లు సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా తెలిపారు.

## వైఎస్ఆర్ టీయూసీ బలోపేతానికి కృషి

**కడప కార్పొరేషన్, మార్చి 17, ప్రభాతవార్త:**



వైఎస్ఆర్ టీయూసీ బలోపేతానికి కృషి చేస్తామని వైఎస్ఆర్ టీయూసీ జిల్లా నగర అధ్యక్షులు మల్లూరి జాషువా, ఏ-1 నాగరాజు పేర్కొన్నారు. శుక్ర వారం కడప పాత రిమ్స్ లగేజీ ఆటో స్టాండ్ సమావేశం నిర్వహించారు. బ్యాలెట్ ఓట్ ద్వారా అధ్యక్షులను నియమించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌టీయూసీ నగర అధ్యక్షుడు ఏ1 నాగరాజు మాట్లాడుతూ పాత రిమ్స్ లగేజీ ఆటో స్టాండు అధ్యక్షులుగా చంద్రమౌళీరెడ్డిని నియమించినట్లు వెల్లడించారు. నగర లగేజీ ఆటోస్టాండ్ నగర అధ్యక్షులుగా రవి ని నియమించామని తెలిపారు. వైఎస్ఆర్ టీయూసీ జిల్లా అధ్యక్షులు జాషువా మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ లగేజీ ఆటో స్టాండ్ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రమ శిక్షణతో మెలగాలన్నారు. ఈనెల 28న జరిగే వైఎస్ఆర్ టీయూసీ ఆవిర్భావ సభలో కార్మికులు, యూనియన్ నాయకులు పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. యూనియన్ నాయకులు నరసింహా, దస్తగిరి, డ్రైవర్లు పాల్గొన్నారు.

## టిడిపిలోకి కమలాపురం కౌన్సిలర్

**కమలాపురం, మార్చి 17, ప్రభాతవార్త:**



కమలాపురంలో సంవత్సరం ముందే ఊపందుకున్న ఎన్నికల వాతావరణం. పట్టణానికి చెందిన మాజీ వైఎస్ఆర్‌సీపీ కార్యకర్త కాపు సామాజిక వర్గం నేత నీలం నరేంద్ర, అతని సతీమణి నీలం ప్రమీళ ఊహించినట్లే టీడీపీలో చేరారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నీలం ప్రమీళ, నరేంద్రతో పాటు గిడ్డంగి వీధి, అరుంధతీవాడ పలువురు యువకులు అతని అనుచరులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీలో చేరిక నిమిత్తం స్థానిక చౌక్ సెంటర్ నుంచి తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన వేదిక వరకు భారీ ర్యాలీతో టీడీపీ నాయకులు పుత్తా నరసింహారెడ్డి ఘనస్వాగతం పలికారు. వైసీపీ నేతల వ్యవహారం, ఎమ్మెల్యే విధివిధానాలు నచ్చలేదన్నారు. వీరి చేరికతో టీడీపీకి మరింత బలం పెరిగిందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

## వైఎస్. జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సిద్దారెడ్డి

**రాయచోటి, మార్చి 17ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని న్యూఢిల్లీలో టిటిడి సలహా మండలి సభ్యుడు బసిరెడ్డి సిద్దారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్బంగా టిటిడి సమస్యలు రాయచోటి నియోజకవర్గం రాజకీయ పరిస్థితులు చర్చించారు. వైసిపి పార్టీ ఆవిర్భావం నుంచి సిద్దారెడ్డి వైఎస్. జగన్‌మోహన్ అడుగుజాడల్లో ఉంటూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేశారు. రాయచోటి నియోజకవర్గం బాలిరెడ్డిపల్లె సిద్దారెడ్డి స్వగ్రామం రాయచోటి నియోజకవర్గంలో సిద్దారెడ్డికి బలమైన ప్రజాబలం బంధుత్వాలు ఉన్నాయి.

## ప్రతి ఉపాధ్యాయుడు లిప్‌పై దృష్టి పెట్టాలని

**వేంపల్లె, మార్చి 17, ప్రభాతవార్త :**



లిప్ కార్యక్రమంలో భాగంగా శుక్ర వారం వేంపల్లె జిల్లా పరిష్ బాలికల ఉన్న పాఠశాలను మానిటరింగ్ అధికారి చెరుకూరు శ్రీనివాస్ పరిశీలించారు. చద వడం, రాయడంలో వెనుకబడిన విద్యార్థుల పురోగతి కోసం ఎలాంటి చర్యలు తీసుకుని ముందుకు వెళ్లాలో ఈ సందర్బంగా ఆయన తెలిపారు. ముఖ్యంగా లెసన్‌ప్లాన్లు, ప్రాక్టీసు పీరియడ్, కేస్‌స్టడీ సిద్దం చేసుకుని బోధన సాగించాలని తెలిపారు. ఉపాధ్యాయుల వ్యక్తిగత లిప్ రికార్డులను పరిశీలించి వాటికి తగు సూచనలు కూడా చేశారు. ఆయన వెంట హెచ్ఎం రమణయ్య, ఉపాధ్యాయి నులు శైలజ, భవాని, రాధ, పద్మజ, వసంత పాల్గొన్నారు.

## నేడు పెద్దమ్మతల్లి దేవర మహోత్సవం

**ప్రొద్దుటూరు క్రైం, మార్చి 17, ప్రభాతవార్త:**

ప్రొద్దుటూరు మండలం లింగాపురం గ్రామంలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో శనివారం శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవర మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ ప్రజలు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి అమ్మవారిని నిలువుట కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆదివారం బోనాలు సమర్పించడం జరుగుతుందన్నారు. భక్తాదులు, ప్రజలు విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో కంచెర్ల శ్రీకాంత్ విజయం

**రామసముద్రం, మార్చి 17, ప్రభాతవార్త**



రామసముద్రం మండల టిడిపి అధ్యక్షులు విజయ్ గౌడు ఆధ్వర్యంలో టీడీపీ ఎమ్ఎల్‌సి కంచెర్ల శ్రీకాంత్ వైసీపీ అభ్యర్థిపై ఘన విజయం సాధించినందుకు టిడిపి నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు, మండల,టిడిపి అధ్యక్షులు విజయ్ గౌడు మాట్లాడుతూ కంచెర్ల శ్రీకాంత్‌కు ఓటు వేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదములు తెలిపారు, రాబోయే రోజుల్లో టిడిపి అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడును, ముఖ్య మంత్రి చేయడం మన కర్తవ్యం అని అన్నారు, అంబే ద్కర్ సర్కిల్ నందు టీడీపీ జెండాకు పూల మాలలు వేసి మరియు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి బానసంచాలు కాల్చి సంబరాలు జరుపు కున్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, విజయ్ గౌడు, క్లస్టర్ శ్రీనివాస్ గౌడు, మాజీ జడ్పీటీసీ, శివశంకర్, కృష్ణంరాజు, చిన్ను స్వామి, రాజేష్, వెంకటరమణరెడ్డి, డిష్ కృష్ణప్ప, నాగరాజు, మాజీ సర్పంచ్ బందిలి శివప్ప,శివ, డాక్టర్ శివ, వేణు, చెంగారెడ్డి, రామూర్తి, కిట్ట, బాలాజీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని వ్యాధులకు హోమియోపతి వైద్యం

### - డా.జనార్ధన మూర్తి



**కడప వైద్యవిభాగం, మార్చి 17, ప్రభాతవార్త:** అన్ని రకాల వ్యాధులు హోమియో పతి వైద్యంతో నయం అవుతాయని డీవైన్ హోమియో కేర్ ఎండీ డా.ఆర్.బి. జనార్దన మూర్తి పేర్కొన్నారు. కడప నాగరాజుపేట రామాలయం ఎదురుగా డీవైన్ హోమియో కేర్ వైద్యశాలలో ఆయన మాట్లాడుతూ హోమియోపతి వైద్యంతో అన్ని వ్యాధులు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా పూర్తిగా నయమవుతాయని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా హోమియోపతి వైద్యం ద్వారా 90శాతం వ్యాధులకు చికిత్స లభిస్తుందన్నారు. అన్ని వయసుల వారికి దాదాపు అన్ని వ్యాధులకు ఎలాంటలి శస్త్ర చికిత్సలు అవ సరం లేకుండా జర్మనీ మందుల ద్వారా చికిత్స చేయబడునని తెలిపారు. దీర్ఘ కాలిక వ్యాధులు నడుము నొప్పి, కీళ్ల నొప్పులు, థైరాయిడ్, బీపీ, షుగర్, స్త్రీ పురుషుల సమస్యలకు మానసిక వ్యాధులకు చికిత్సతో పాటు కౌన్సెలింగ్ ఇవ్వ డం జరుగుతుందన్నారు. 90 రోజుల్లో 15 కిలోలు బరువు తగ్గించేందుకు వైద్య అందిస్తామన్నారు.

## ఇంటర్ ఇంగ్లీష్ పరీక్షకు 1054 మంది గైర్హాజర్

**కడప ఎడ్యుకేషన్, మార్చి 17, ప్రభాతవార్త:**

ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా 92 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష 23856 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 1054 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు కావడంతో 22802 మంది విద్యార్థులు పరీక్షలు రాయడంతో 95.58 శాతంగా నమోదైంది. రాయచోటిలోని ఓ పరీక్ష కేంద్రంలో ఒక విద్యార్థి చూచి రాతకు ప్రయత్నించగా విద్యార్థిని డీబార్ చేస్తూ అధికారులు బోర్డుకు సిఫార్సు చేయడం జరిగింది. ఈ పరీక్ష కేంద్రాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించడానికి రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు నుంచి పరిశీలకుడిగా రవిశంకర్ నాయక్ శుక్రవారం పర్యవేక్షించారు. ఈయనతో పాటు జిల్లా ఆర్ఐవో మరియు నలుగురు జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, నలుగురు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయడం జరిగింది. సమస్యాత్మకంగా ఉన్న 13 పరీక్ష కేంద్రాల్లో 13 మంది సిట్టింగ్ స్క్వాడ్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది.

## పంచాయతీకి రూ.5.70లక్షలు ఆదాయం

**రామసముద్రం మార్చి 17, ప్రభాతవార్త**



రామసముద్రం గ్రామ పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన వారపు సంత, దినసరి మార్కెట్, బస్టాం డ్ గేటు వేలంపాట ద్వారా పంచాయతీ కి రూ.5.70 లక్షలు రూపాయలు ఆదాయం చేకూరినట్లు ఈఓపీఆర్డి చలపతిరావు, గ్రామ సర్పంచ్ కవిత, పంచా యతీ కార్యదర్శి విద్యావతి పేర్కొ న్నారు .ఈ సందర్బంగా ఆయన మాట్లా డుతూ వారపు సంత,దినసరి మార్కెట్‌ను రామసముద్రంకు చెందిన జీ. కలందర్ రూ. 3లక్షల 65వేల రూపాయలు వేలం పాడి దక్కించుకున్నారు. రూ. 2 లక్షల5 వేల రూపాయలకు రామూర్తి బస్టాండ్ గేటు దక్కించుకున్నారు పంచాయతీకి ఆదాయం చేకూరింది. అయితే గత ఏడాదిని పోల్చుకుంటే ఈ ఏడాది గ్రామపంచాయతీకి ఆదాయం సన్నగిల్లిందని తెలుస్తోంది. కార్యక్రమం లో గ్రామ సర్పంచి కవిత,వేలం పాటలో పాల్గొన్న వారు నాగరాజు, రామూర్తి, ప్రతాప్, భాస్కర్, కలందర్, సలీమ్ పాల్గొన్నారు.

## 20న నిరుద్యోగ యువత అప్రెంటీస్ మేళా

### - ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి

**తంబళ్లపల్లె, మార్చి 17, ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటీఐలో ఈనెల 20న ప్రధాన మంత్రి అప్రెంటీస్ మేళా జరుగుతుందని నిరుద్యోగ ఐటీఐ విద్యార్థులు ఈ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో శ్రీసిటీ, శ్రీకాళహస్తిలోని పలు కంపెనీలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేసుకొని అప్రెంటీస్ విధానంలో ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఐటీఐ ప్రాంగణంలో ఈనెల 20న తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు 9494080339 నంబరును సంప్రదించాలన్నారు.

## యువ భేరీకి తరలిన తెలుగు తమ్ముళ్లు

**తంబళ్లపల్లె, మార్చి 17, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ విజయ దుందుబి మోగించడంతో తెదేపా నాయకులు రెట్టించిన ఉత్సాహంతో శుక్రవారం ములకలచెరువులో జరుగుతున్న లోకేష్ యువభేరీకి విజయదరహాసంతో పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ మధ్య కాలంలో ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ గెలుపు కోసం తెదేపా నాయకులు రేయింబవళ్లు కష్టపడిన విషయం అందరికీ తెలి సిందే. ఈ సందర్భంగా అధికార పార్టీ నాయకుల నుంచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని మాజీ ఎమ్మెల్యే జయశంకర్ యాదవ్ ఆదేశాల మేరకు మండల టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి సారథ్యంలో మొక్కవోని ధైర్యంతో శ్రీకాంత్ విజయం కోసం కార్యకర్తలు విజయానికి కృషి చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు మండల కేంద్రంలో బాణాసంచా పేల్చి మాజీ సీఎం చంద్రబాబు, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచిపెట్టారు.

## చిన్నారుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యం..

**కడప కార్పొరేషన్, మార్చి 17, ప్రభాతవార్త:**



ప్రతి ఒక్క విద్యార్థి మంచిగా చదువుకొని భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి ఎదగాలి. కష్టపడి తాము అనుకున్న రంగాల్లో రాణించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సొంత ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని నాగార్జున విద్యా సంస్థల గ్రూప్ ఛైర్మన్ ఎం.శివశంకర్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీదేవి సూచించారు. పటిష్టమైన ప్రణాళికలతో చిన్నారుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. శుక్రవారం స్థానిక మారుతీ నగర్‌లోని నాగార్జున మోడల్ స్కూల్లో వార్షికోత్సవ వేడుకలు నిర్వ హించారు. చిన్నారులకు కాన్వొకేషన్ పట్టాలను ప్రదానం చేశారు. తెలుగు, హిందీ సినీ గీతాలకు చిన్నారులు నృత్య ప్రదర్శనలు అలరించాయి. నాటికలు, జోక్స్ ఆహుతులను అలరించాయి. అనంతరం వారు మాట్లాడుతూ ఉన్నత విద్యా ప్రమాణాలు పాటిస్తున్నామని తెలిపారు. ఒత్తిడికి లోను కాకుండా ఆడుతూ, పాడుతూ ఉత్సాహంగా నేర్చుకునే విధంఆ ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. ఆధునిక సాంకేతికతతో కూడిన బోధనా పద్ధతులను అనుసరిస్తు న్నామని తెలిపారు. కార్యక్రమంలో స్కూలు డీన్ కుళాయప్ప, ప్రిన్సిపల్ కృష్ణ వేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు ఇదేమి ఖర్మ కార్యక్రమం

**రామాపురం, మార్చి 17ప్రభాతవార్త:**

రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జ్ ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం మూడు గంటలకు ఇదే కర్మ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ టిడిపి నాయకులు తెలిపారు. మొదటిగా మండలంలోని కసిరెడ్డిగారిపల్లి పంచాయతీ పరిధిలోని కొత్తరోడ్డు, నారాయణపురం, గువ్వల హరిజనవాడ, శివశంకరపురం, అనంతపురం గువ్వల చెరువు పంచాయతీలోని రెడ్డిగారిపల్లి గ్రామాలలో ఇదే కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పలు గ్రామాల టిడిపి నాయకులు తెలిపారు.

## పన్నుల చెల్లింపులో ప్రజలకు ఊరట

### వడ్డీ మినహాయించిన ప్రభుత్వం : ఎమ్మెల్యే

**ప్రొద్దుటూరు మార్చి 17, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని గృహాలకు వ్యాపార సముదాయాలకు ప్రభుత్వ భవనాలకు సంబంధించిన అన్ని రకాల పన్నులలో వడ్డీ మినహాయించి మార్చి 31 లోగా చెల్లించాలని ప్రభుత్వం ప్రజలకు వెసులుబాటు కల్పించిందని వెంటనే పన్నులు చెల్లించి పురపాలక సంఘానికి సహకరించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్పర్సన్ ఛాంబర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ఆయా ఆస్తుల భూముల విలువను బట్టి పన్నులు నిర్ణయిస్తారని తెలిపారు. ఈ పన్నులు చెల్లించడంలో కొంతమంది సక్రమంగా చెల్లిస్తుంటే మరికొందరు చెల్లించని వారున్నారన్నారు. అలా చెల్లించని వారిలో 1993 నుండి ఇప్పటివరకు సుమారు 15 కోట్ల బకాయిలు ఉన్నాయన్నారు. మున్సిపాలిటీకి సుమారు పదకొండు కోట్లు నష్టం వాటిల్లే పరిస్థితి ఉన్నా ప్రభుత్వ ఆదేశాల మేరకు కేవలం అసలు మాత్రమే వసూలు చేస్తున్నారన్నారు ఈ అవకాశాన్ని మున్సిపల్ పరిధిలోని ప్రతి ఒక్కరు ఉపయోగించుకొని వడ్డీ లేకుండా అసలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ పన్నులు చెల్లించడం వల్ల మున్సిపాలిటీ అభివృద్ధి మౌలిక వసతులు కల్పించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు ప్రజలు చెల్లించిన పన్నుల వల్లే 120 కోట్లతో అమృత పథకం కింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగ స్వామ్యంతో త్రాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేశామన్నారు. మున్సిపల్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని సకాలంలో పన్నులు చెల్లించి సహకరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు లు పాల్గొన్నారు.

## మైనార్టీల ఓట్లు దండుకునే బడ్జెట్



**కడప ఏడురోడ్లు, మార్చి 17, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2,79,279లక్షల కోట్ల వార్షిక బడ్జెట్‌లో మైనార్టీ సంక్షేమానికి 4203 కోట్లు కేటాయించడం చూస్తే రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఈ బడ్జెట్ కేటాయించారని ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ మగ్బూల్ బాషా అన్నారు. బడ్జెట్ అభివృద్ధి కోసం కేటాయించలేదని బాగా అర్థం అవుతోందన్నారు. గత సంవత్సరం ఇచ్చిన బడ్జెట్ దొడ్డి దారిన మళ్లిం చారని ఈ బడ్జెట్ కూడా అలా మళ్లించకుండా అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోందన్నారు.

## కలెక్టరేట్ వద్ద ధర్నా

**కడప ఏడురోడ్లు, మార్చి 17, ప్రభాతవార్త:**



గత సంవత్సరం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేయడం జరిగింది. సమ్మెలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు రూ.6వేలు హెల్త్ అలవెన్స్ ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఆ హెల్త్ అలవెన్సు ఇంజినీరింగ్ కార్మికులకు కూడా అమలు చేయమని సమ్మెలో భాగంగా కోరడం జరిగింది. అది ప్రభుత్వం అమలు చేయడం లేదు. సీఎం ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని చేయలేదు. జీవో నెంబరు 30 సవరించి 7 ప్రకారం రూ.18500 వేతనం ఇవ్వాలని కార్మికులకు ఏపీసీఓఎస్ పేరుతో సంక్షేమ పథకాలను రద్దు చేశారు. కార్మికులకు ఏపీఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని భారత దేశంలో అతి పెద్ద ధర్మాసనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెప్పింది. క్లాప్ మరియు కోవిడ్‌లో పని చేస్తున్న కార్మికులను ఏపీసీఓఎస్‌లోకి తీసుకోవాలని ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం పరిగనలోకి తీసుకొని మాకు న్యాయం చేయాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో నిరవదిక సమ్మె చేస్తామని సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి పీవీ సుబ్బయ్య, మున్సిపల్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సిద్ధు గోపి, సహాయ కార్యదర్శులు ఆనందరావు, జిల్లా కమిటీ సభ్యులు తిరుపాల్, నగర అధ్యక్షులు సుంకర రవి, నాయకులు సుంకర కిరణ్, నగర నాయకులు ఇత్తడి ప్రకాష్, నాగరాజు, జయపుత్రుడు, చెంద్రాయుడు, హనుమంత్‌రెడ్డి, పాలకొండ్రాయుడు, రమణ కుమార్, కార్మికులు పాల్గొన్నారు.

## కార్పెంటర్ల ఆధ్వర్యంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు

**కడప ఏడురోడ్లు, మార్చి 17, ప్రభాతవార్త:**



27వ డివిజన్ గౌస్‌నగర్‌లో మొదటి వీధిలో ఉండే కార్పెంటర్లుగా పని చేసే షంషీర్ వీధిలో ఆడుకునే పిల్లలు స్కూటర్లు ఎక్కువ వేగంతో తిరుగుతుండడంతో తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. అది గమనించిన ఆయన తన సొంత ఖర్చుతో రెండు వేగ నియంత్రికలను ఏర్పాటు చేశారు. అందుకు గాను జేకే జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు లయన్ పఠాన్ ఖాదర్ బాషా అతనిని అభినందించారు. ఎవరో ఏదో చేస్తారని మనం ఆశపడకుండా ఎదురు చూడకుండా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం స్ఫూర్తిదాయకమన్నారు.అధికారులు దృష్టి సారించి గౌస్‌నగర్‌లో ఉండే పలు వీధుల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు.

## నోటి క్యాన్సర్ రాకుండా జాగ్రత్తలు పాటించాలి

**లక్కిరెడ్డిపల్లె, మార్చి 17, ప్రభాతవార్త:**

నోటి క్యాన్సర్ రాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని దంత వైద్యులు కీర్తిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నోటి క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కొంత మందికి నోట్లోని దంతాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధూమపానం, తంబాకు, గుట్కా, పాన్ పరాక్ వంటి మాదక ద్రవ్యాల వలన నోటి క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. చాలా మంది యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి నోటి క్యాన్సర్ తెచ్చుకుంటున్నారని ఆమె తెలిపారు. పళ్లు పుచ్చిన తరువాత ఎక్కువ రోజులు అలాగే పెట్టుకుంటే క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. దంతాలు ఆరోగ్యంగా ఉన్నప్పేడే మనిషి కూడా ఆరోగ్యకరంగా ఉంటారని ఆమె తెలిపారు. ఉదయం, రాత్రి తప్పని సరిగా బ్రష్ చేయాలన్నారు. చిగుళ్ల బలంగా ఉండాలంటే కూరగాయలు పాలు గుడ్డు వంటి ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. చిన్న పిల్లలకు చాక్లెట్లు, చిప్స్, ఐస్‌క్రీం, కురుకురేలు వంటి పదార్థాలు పెట్టకూడదన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్లు రీలోఫర్ బేగం, ధరణి కుమార్, శ్రీనివాసరెడ్డి భరత్, సుభాషిని, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి 19 వరకు ఉరుసె షరీఫ్



**కడప వైద్యవిభాగం, మార్చి 17, ప్రభాతవార్త:** మార్చి 18వ తేదీ నుంచి 19 వరకు హాజరతా ఖ్వాజా సయ్యద్ షా అబ్దుల్ హక్ చిస్టివుల్ ఖాద్రి ఉరుసు జరుగుతుందని సజ్జాద ఎనషీన ఆస్థాన ఏ షహమీరియా పీఠాధిపతి సయ్యద్ షా హుసేని బాషా షహమీరి పేర్కొన్నారు. 18వ తేదీ నమాజ్ అనంతరం సయ్యద్ షా హుసేని బాషా షహమీరి, సజ్జాద ఏ నసీన్, ఆస్థాన ఏ షహమీరియా ఇంటి నుంచి గంధం ఊరేగింపుతో రవీంద్రనగర్‌లోని దర్గా వద్దకు చేరుకొని పూల చాందిని గంధం సమర్పించి నమాజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం, 19న ఏడురోడ్ల దగ్గరలోని వైట్ హౌస్‌లో సెమినార్ కార్యక్రమం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉంటుందని తెలిపారు. ముఖ్య అతిథులుగా కర్నూలు ఉర్దూ యూనివర్శిటీ మాజీ వైస్ ఛాన్సలర్ మౌలానా డా.రాహి ఫిదాయి, డా.వశీవుల్లా, సత్తార్ సాహెబ్, ప్రొఫెసర్ నిసార్ అహ్మద్, ప్రొఫెసర్ సత్తార్ సాహిర్ హాజరవుతారని తెలిపారు.

# 'పట్టభద్రులూ' పనికిరాకుండా ఓట్లేశారు!!

## ప్రధాన అభ్యర్థుల కొంప ముంచిన చెల్లని ఓట్లు

## 8 రౌండ్లలోనే 23995 చెల్లని ఓట్లు - ఇవి దొంగ ఓట్లా? చేతకాక వేశారా?

**రాజంపేట అర్బన్, మార్చి 17 ప్రభాతవార్త**

డిగ్రీ చదివిన పట్టభద్రులూ పప్పులో కాలేశారు. ఒకటి కాదు.. రెండు కాదు... వేలాది మంది వేసిన ఓట్లు చెల్లకుండా పోయాయి. డిగ్రీ చదివినవారు ఓటు సక్రమంగా వేయలేరా? తెలిసి చేశారా? లేక అవగాహన లేక వేశారా? వీటిల్లో దొంగ ఓట్లు ఎక్కువగా ఉన్నాయా? పట్టభద్రులే సక్రమంగా ఓటుహక్కు వినియోగించుకోని పరిస్థితుల్లో ప్రత్యక్ష ప్రసారాల్లో ఆరో క్లాసు చదివిన వారికి కూడా పట్టభద్రుల ఎన్నికల్లో ఓటుహక్కు లభించిందంటే రెవెన్యూ అధికారులు ఏ స్థాయిలో అధికారపక్షానికి తొత్తులుగా మారి సహకరించారో అర్థం చేసుకోవచ్చు. ఉపాధ్యాయ పట్టభద్రుల ఎన్నికల్లో కూడా బోగస్ యూనివర్శిటీల పేరుతో ఓటర్లుగా నమోదైనట్లు తెలుస్తోంది. అలాగే పట్టభద్రుల్లో కూడా బోగస్ ఓట్లు ఉన్నాయన్న అనుమానాలకు తాజాగా పట్టభద్రుల ఎన్నికల చెల్లని ఓట్లను చూస్తే అర్థమవుతోంది. చెల్లని ఓట్లు ప్రధాన అభ్యర్థుల కొంప ముంచాయి. తెలిసి చేసినా తెలియక చేసినా పట్టభద్రులకు సరైన అవగాహన లేకే చెల్లని ఓట్లు వేలాదిగా నమోదైనట్లు అర్థం చేసుకోవచ్చు. ఎందుకంటే ఒక రౌండ్ కాదు.. రెండు రౌండ్లు కాదు.. శుక్రవారం రాత్రి 9.30 గంటల వరకు అధికారికంగా ఎన్నికల అధికారులు ప్రకటించిన మేరకే 23995 ఓట్లు చెల్లకుండా పోయాయని స్పష్టమవుతోంది. హోరాహోరీగా పశ్చిమ పట్టభద్రుల ఎన్నికలో వైకాపా, తెలుగుదేశం అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిల మధ్య పోటీ జరుగుతోంది. వైకాపా అభ్యర్థి 8 రౌండ్లు ముగిసేసరికి 1449 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. ఇకపోతే చెల్లని ఓట్లను పరిశీలిస్తే ఆధిక్యంలో ఉన్న అభ్యర్థికి లభించిన ఓట్లు(8వ రౌండ్ వరకు) 74678 కాగా ఈ రౌండ్ వరకు చెల్లని ఓట్లే 23995 నమోదు అయ్యాయి. అంటే ఆధిక్యంలో అభ్యర్థికి లభించిన ఓట్లతో విశ్లేసిస్తే 35 శాతం చెల్లని ఓట్లు అని చెప్పవచ్చు. 1 నుంచి 8 రౌండ్లలో వైసిపి, టిడిపి అభ్యర్థులకు లభించిన ఆధిక్యత కంటే చెల్లని ఓట్లే కొన్నిరెట్లు అధికంగా ఉన్నాయి. 1 రౌండ్‌లో వైసిపి అభ్యర్థికి సమీప టిడిపి అభ్యర్థి కంటే 863 ఓట్లు ఆధిక్యం కాగా, చెల్లని ఓట్లు 1933. 2వ రౌండ్‌లో వైసిపి అభ్యర్థికి 1004 ఓట్లు ఆధిక్యం కాగా చెల్లని ఓట్లు 1894. 3వ రౌండ్‌లో వైసిపి అభ్యర్థికి 76 ఆధిక్యం కాగా చెల్లని ఓట్లు 1711, 4వ రౌండ్‌లో వైసిపి అభ్యర్థికి 22 ఓట్లు ఆధిక్యం కాగా చెల్లని ఓట్లు 1814. 5వ రౌండ్‌లో వైసిపి అభ్యర్థి 1 ఓటు ఆధిక్యం కాగా చెల్లని ఓట్లు 1935, 6వ రౌండ్‌లో వైసిపికి 43 ఓట్లు ఆధిక్యం కాగా చెల్లని ఓట్లు 1855, 7 రౌండ్‌లో టిడిపి అభ్యర్థికి 637 ఓట్లు ఆధిక్యం కాగా చెల్లని ఓట్లు 1920. 8వ రౌండ్‌లో వైసిపి అభ్యర్థికి 67 ఓట్లు ఆధిక్యం కాగా చెల్లని ఓట్లు 2012 కావడం విశేషం. పట్టభద్రులే విలువైన ఆయుధం లాంటి ఓటును పనికిరాకుండా వినియోగించారంటే ఆశ్చర్యం కలగక మానదు. ఎన్నికల కమిషన్ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే పట్టభద్రులకు కూడా ఓటు వేసే విషయంలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రకటనల ద్వారా కాని, ప్రసార మాధ్యమాల ద్వారా కాని పట్టభద్రులను కూడా చైతన్యం చేయాల్సిన పరిస్థితి చెల్లని ఓట్లను పరిశీలిస్తే స్పష్టమవుతోంది.



అనంతపురంలో జరుగుతున్న పట్టభద్రుల ఎన్నికల కౌంటింగ్

## ఏఈవోగా ఎంపికైన జితేందర్ రెడ్డి

**రాయచోటి, మార్చి 17ప్రభాతవార్త:**



అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం బాల్‌రెడ్డిగారి పల్లెకు చెందిన బసిరెడ్డి జిత్యేందర్ రెడ్డి అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్‌గా సెలక్ట్ అయ్యారు. 2021లో ఎస్ఎస్‌సి సిజిఎల్ పరీక్షలు నిర్వహించగా శుక్రవారం వచ్చిన ఫలితాల్లో జితేందర్‌రెడ్డి సెలెక్ట్ అయ్యారు. ఈయన తల్లి దండ్రులు ఇద్దరు ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి బ్రహ్మరథం

**- తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో వెల్లువెత్తిన ఆనందహేళ**



**చిన్నమండెం, మార్చి 17ప్రభాతవార్త:**

ఈనెల 13న జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో 16న వెలువడిన పట్టభద్రుల ఫలితాల్లో తూర్పు రాయలసీమ, ఉత్తరాంధ్ర అభ్యర్థులైన శ్రీకాంత్, చిరంజీవి, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి గెలుపు దిశగా అత్యధిక మెజార్టీ ఇచ్చిన సందర్భంగా బస్టాండ్ , పీర్ల మాఖాన్ సర్కిళ్లలో శుక్రవారం టిడిపి శ్రేణులు టపాసులు పేల్చి స్వీట్ పంచి చంద్రబాబు, లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు తౌహీద్ ఖాన్, మాజీ సర్పంచ్ మల్లికార్జున, తెలుగు యువత నాయకులు రాంప్రసాద్ నాయుడు, బాలచంద్ర యాదవ్, రాజంపేట పార్లమెంట్ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి రెడ్డెప్ప, తంజీర్, సైపుల్లా, వాజీద్, తాజుద్దీన్, రంగామల్లురెడ్డి, శివయ్య, రామచంద్రయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశంలో టమోటా, వరి పంటల గురించి గలమెత్తిన పీలేరు ఎమ్మెల్యే

**పీలేరు, మార్చి 17 ప్రభాతవార్త:**



శుక్రవారం విజయవాడలో అసెంబ్లీ సమావేశంలో జరుగుతున్న నేపథ్యంలో పీలేరు శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లో పండిస్తున్నటువంటి పంటల గురించి మాట్లాడుతూ టమోటా, వరి, కూరగాయలు పండిస్తున్న పడమర మండలాల రైతులు ఎక్కువశాతం బోరు బావులపైనే ఆధారపడి పండిస్తున్నారని రైతులకు డ్రిప్ అనేది గొప్ప వరం అన్నారు. ఈసంవత్సరం సూక్ష్మసేద్యానికి వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు ఈసంవత్సరం ఎంత కేటాయించారు, సన్నకారు, చిన్నకారు, మధ్యతరగతి రైతులకు ఎటువంటి నిబంధనలు లేకుండా 5 ఎకరాల లోపు ఉన్నవారికి వంద శాతం రాయితీ వచ్చే ప్రాతిపదికన ఉన్నదా లేదా తెదేపా ప్రభుత్వం ఉన్నప్పుడు కరువు పరిస్థితులు ఉన్న సమయంలో రెయిన్‌గన్స్ స్పింకర్లు డ్రిప్ పరికిరాలు కొందరికి వ్యవసాయ పరికరములు తాత్కాలికంగా వాడుకోవడానికి ఇచ్చారు. కానీ వాటిని ఇప్పటి వరకు తెదేపా నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు ఇవ్వలేదు. వ్యవసాయ శాఖ అధికారులు వాటిని స్వాధీనం చేసుకోవడం పై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వం వారు వెంటనే స్పందించి స్వాధీన పరుచుకోవాలని అన్నమయ్య జిల్లాలో ఎక్కువ శాతం కరువు ఉన్న పరిస్థితుల్లో రైతులు డ్రిప్‌పరికరాలకు దరఖాస్తు చేసుకున్నప్పుడు త్వరితగతిన ఎటువంటి జాప్యం లేకుండా రైతులుకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. మిట్ట ప్రాంతాలలో ఉన్న రైతులకు ఐదు ఎకరాల లోపు ఉన్న సన్నకారు రైతులకు డ్రిప్ పరికరములు వందశాతం రాయితీతో ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశంలో గలమెత్తారు.

## డిఈవోను సన్మానించిన టీచర్స్ యూనియన్ నాయకులు

**రాయచోటి టౌన్, మార్చి 17ప్రభాతవార్త:**



అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి పురుషోత్తం బాధ్యతలు చేపట్టడంతో శుక్రవారం డిసిఈబి కార్యదర్శి మునిరెడ్డి, వెంకటరామయ్యలు దుశ్శాలువతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఇక్కడ పనిచేస్తున్న రాఘవరెడ్డి బదిలీ కావడం ఈయన కొత్తగా జాయిన్ కావడం జరిగింది.

## రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి ఎక్కడ

**- బడ్జెట్‌పై కాంగ్రెస్ రాష్ట్ర ప్రతినిధి అన్వర్ సూటి ప్రశ్న**

**పోరుమామిళ్ళ రూరల్, మార్చి 17ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో కేవలం అరకొర సంక్షేమం తప్ప యువతకు ఉపాధి, రాష్ట్ర అభివృద్ధికి చోటు ఎక్కడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అన్వర్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ బడ్జెట్ చూస్తుంటే అభివృద్ధి నిల్, అప్పులు ఫుల్ అన్నచందంగా ఉందని, కేవలం ఫ్యాన్సీ నెంబర్లతో అంకెల కూర్పు ఉన్నట్టుగా ఉందని ఎద్దేవ చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పిన జగన్ ప్రభుత్వం నాలుగు సంవత్సరాలైన దాని ఊసే లేదని కనీసం ఎన్నికల ముందు ప్రవేశపెట్టిన ఈ సంవత్సరం బడ్జెట్‌లోనైనా ఉపాధికి పెద్ద పీట వేస్తారని నిరుద్యోగ యువత ఎంతో ఆశగా ఎదురు చూస్తుంటే వారికి నిరాశే మిగిలిందన్నారు. సంక్షేమం తప్ప అభివృద్ధికి చోటే లేని ఈ బడ్జెట్‌లో సంక్షేమంలో కూడా కోత విధించారని ఆయన ఆక్షేపించారు. అనేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బడ్జెట్ ప్రసంగంలో నిధులు కేటా యించడం తప్ప ఈరోజు వరకు కూడా ఆ కార్పొరేషన్ల ద్వారా ఒక్క రూపాయి కూడా విడుదలైన సందర్భాలు లేవని ఆయన దుయ్యబట్టారు. భారీ నీటి ప్రాజెక్టులు గురించి కానీ, కడప ఉక్కు కర్మాగారం గురించి కానీ, ఇతర చిన్న నీటి ప్రాజెక్టుల గురించి కానీ ఈ బడ్జెట్‌లో ప్రస్తావన లేకపోవడం చాలా దారుణమని పారిశ్రామిక రంగానికి పెద్దగా కేటాయింపులు లేవని, అసత్యాలు కొనసాగింపుగా ఈ బడ్జెట్ ప్రసంగం ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ బడ్జెట్‌లో అంకెల గారడి తప్ప మరే విధమైన ప్రయోజనం లేదని ఆక్షేపించారు.

## సుస్థిర సహజ వ్యవసాయంపై శిక్షణ

**మైదుకూరు మార్చి 17, ప్రభాతవార్త**



మైదుకూరు మండలం ఓని పెంట ఎన్జీవో ఆఫీస్ నందు నాబార్డ్ వారి సహాయ సహకారము లతో డిపిసిసి, ఎన్జీవో ఆధ్వర్యంలో జీవనోపాదుల యాజమాన్య, అభి వృద్ధి సుస్థిర సహజ వ్యవసాయ పద్దతులపై స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమమునకు ఓనిపెంట ఎస్బిఐ మేనేజర్ రఘు నాద్ కుమార్ పాల్గొన్నారు, రఘునాద్ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారని. పొదుపు సంఘాలు ఏర్పాటు చేసు కొని బ్యాంకుల ద్వారా సత్ సంబంధాలు కలిగి ఉండాలని. బ్యాంకు నుండి తీసుకొన్న రుణాన్ని సకాలములో చెల్లిస్తూ తిరిగి పొందాలని వెనుక బడిన గ్రూప్ లను పెండింగ్ లేకుండా ముందుకు నడిపించాలని కోరారు. ఎన్జీవో రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయముతో పంటలు పండించుకొని ఆరోగ్యమును పర్యావరనాన్ని, భూమిని కాపాడుకోవాలన్నారు. మహిళలకు విత్తన గుళికలు జీవామృతం తయారు చేసుకొను విధానమునుచేసి చూపించడం జరిగింది. కార్యక్రమంలొ కె వి కె శాస్త్రవేత్త డా.కాంతిశ్రీ,,ఎన్జీవో రాజశేఖర్ రెడ్డి, ఎఫ్ పి ఓ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీఈవో ఏపీ సీ ఎన్ ఎఫ్ ఎం.టి రామాంజనేయులు, రామనంద రెడ్డి, సిహెచ్ బాలయ్య పాల్గొన్నారు.

## ఆర్టీసి డిపిటివోగా బాధ్యతలు చేపట్టిన పడగండ్ల రాము

**రాయచోటి, మార్చి 17ప్రభాతవార్త:**

రాయచోటి ఎపి ఆర్టీసి డిపిటివోగా పి. రాము శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టినట్లు రాయచోటి డిపో మేనేజర్ ధనుంజయ తెలి పారు. మదనపల్లి వన్, మదనపల్లి టు, పీలే రు, రాజంపేట రాయచోటి ఐదు డిపోల పరిధి లో డిఎంలు మొట్టమొదటిసారిగా శనివారం డిపిటివోను కలవనున్నట్లు ఆయన తెలిపారు. విజయనగరం జోనల్ స్టోర్స్ నందు పనిచేసిన రాము 14 మార్చి 2023 రిలీవ్ అయ్యి రాయచోటిలో బాధ్యతలు చేపిట్టనట్లు వారు తెలిపారు.

## కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయింపు

**రాజంపేట అర్బన్, మార్చి 17 ప్రభాతవార్త**

భారీఎత్తున అక్రమాలు జరిగిన పోలి కొండల వద్దే రాజంపేట కేంద్రీయ విద్యాలయం నిర్మాణానికి స్థలం కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ పిఎస్ గిరిషా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు స్థలం కేటా యింపుకు సంబంధించి కేంద్రియ విద్యాలయం డిప్యూటి కమిషనర్‌కు సమా చారాన్ని పంపారు. మొదట కేటాయించిన స్థలంలో కాకుండా పోలి రెవెన్యూ గ్రామంలో సర్వేనంబరు 1802/4లో 1.50 ఎకరాలు, 1802/5లో 1.50 ఎకరాలు, 1803లో 4.21 ఎకరాలు కేటాయించారు. ఈ మేరకు కేంద్రియ విద్యాలయానికి స్వాధీన పత్రాలను కూడా పంపాయి. రాజంపేట పట్టణానికి కేవ లం 2 కిలోమీటర్ల దూరం లోను, నెల్లూరు రోడ్డు నుంచి కేవలం అరకిలోమీటరు పరిధిలోనే ప్రస్తుతం కేటా యించిన స్థలం ఉంది. దీనివల్ల రవాణాపరంగా విద్యార్థులకు కాని, తల్లిదండ్రు లకు కాని వచ్చేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండ వు. ఈ మేరకు ఈ భూమిని కేటాయించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. భవిష్యత్తులో కేంద్రియ విద్యాలయం విస్తరణ చేయాలన్నా పక్కనే ప్రభుత్వ భూములు అందుబాటులో ఉండడంతో ఈ స్థలంపైనే మొగ్గు చూపినట్లు తెలుస్తోంది.

**బిజెపి హర్షం :** కేంద్రియ విద్యాలయానికి త్వరగా భూమి కేటాయించినందుకు బిజెపి అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ పిఎస్ గిరిషాకు కృతజ్ఞతలు తెలిపారు. రాజంపేట సబ్‌కలెక్టర్, తహశిల్దారులు కూడ మంచి భూమిని కేటాయించారని పేర్కొన్నారు. త్వరగా పనులు ప్రారంభమయ్యేలా తమవంతు కృషి చేస్తామన్నారు.

## రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ మనాక్ పోటీలకు కట్టవారిపల్లె విద్యార్థి ఎంపిక



రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థికి బహుమతి ప్రధానం చేస్తున్న హెచ్ఎం గోపాలకృష్ణ

**రాజంపేట అర్బన్, మార్చి 17 ప్రభాతవార్త**

వ్యవసాయంలో నూతన పద్ధతుల ద్వారా నీటిపారుదల చేసే అంశంపై ఓ విద్యార్థి రూపొందించిన ప్రదర్శన రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. పెనగలూరు మండలం కట్టావారిపల్లె హైస్కూల్‌కు చెందిన మన్నూరు మనోజ్‌కుమార్ రైతులకు నూతన పద్ధతుల ద్వారా నీటిపారుదలను సులభతరం చేసేందుకు రూపొందించిన ప్రాజెక్టు రాష్ట్ర పోటీలకు ఎంపికైంది. ఈనెల 23న కాకినాడలో జరిగే పోటీల్లో ఈ ప్రదర్శన పోటీల్లో నిలవనుంది. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా 8వ తరగతి చదువుతున్న మనోజ్‌ను ప్రధానోపాధ్యాయులు లేబాకు గోపాలక్రిష్ణ, సైన్స్ ఉపాధ్యాయులు సురేష్‌కుమార్‌రెడ్డి, క్రిష్ణారెడ్డిలు శుక్రవారం అభినందించి మెమెంటో, మెడల్స్ సన్మానించారు. తమ హైస్కూల్ విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రదర్శనకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని హెచ్ఎం పేర్కొన్నారు.

## పంచాయతి గదుల వేలం ద్వారా అభివృద్ధి : డిఎల్‌పిఒ

**రైల్వేకోడూరు రూరల్, మార్చి 17 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు పట్టణంలోని గ్రామ పంచాయతి గదుల వేలం ద్వారా రైల్వేకోడూరు గ్రామ పంచాయతికి మరింత అభివృద్ధి చెందనుందని, గత సంవత్సరం కంటే ఈ దఫా ఉపసర్పంచ్ తోట శివసాయి నేతృత్వంలో ఆదాయం రెట్టింపు అయ్యిందని రాజంపేట డిఎల్‌పిఒ నాగరాజు అన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతి కార్యాలయంలో 48 గదుల వేలంపాటను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతికి వేలం పాటల ద్వారా మరింత ఆదాయం వస్తున్నదని, సంబంధిత సర్పంచ్, ఉపసర్పంచ్, ఇఒలు నిరంతరం శ్రమిస్తూ పరిపాలనలో కట్టుదిట్టంగా నిర్వహించి పంచాయతి అభివృద్ధికి నిత్యం శ్రమించడంతో ఆదాయానికి మార్గం ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా చిట్వేలిరోడ్డు ప్రధాన రహదారిలో ఉన్న రూముల ద్వారా గతంలో 39 లక్షలు వచ్చేదని, ఇప్పుడు 37.45 లక్షలు ఆదాయం వచ్చిందని అన్నారు. ముఖ్యంగా కోడూరు పంచాయతిలో అభివృద్ధి పనుల్లోను, పారిశుద్ధ్యంలోను పోటీపడి అభివృద్ధిని సాగిస్తున్నారని వారు అన్నారు. ఉపసర్పంచ్ తోట శివసాయి కట్టుదిట్టమైన పారిశుద్యాన్ని సిసిరోడ్లు, డ్రైనేని వ్యవస్థ తదితర వాటిపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపిస్తున్నారని, గతంలో కంటే ఈ దఫా పారిశుద్యానికి, సిసి రోడ్లకు, డ్రైనేజికి ప్రాధాన్యత ఇచ్చారని, పట్టణంలో పారిశుద్యానికి పెద్దపీట వేసి అభివృద్ధికి దోహదపడుతున్నారని తోట శివసాయిని అభినందించారు. ముఖ్యంగా ఇదే విధానాన్ని కొనసాగిస్తే రాష్ట్రంలో ఉత్తమ పంచాయతిగా గుర్తింపు వస్తుందని డిఎల్‌పిఒ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి నాగార్జున, ఇఒ రామసుబ్బారెడ్డి, పంచాయతి సిబ్బంది, వేలం పాటలో పాల్గొన్నవారు తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**– జిల్లా విద్యాశాఖాధికారి ఎద్దుల రాఘవరెడ్డి**

**కడప ఎడ్యుకేషన్, మార్చి 17, ప్రభాతవార్త:**



వైఎస్ఆర్ జిల్లా నూతన డీఈవోగా ఎద్దుల రాఘవరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో అన్నమయ్య జిల్లా డీఈవోగా విధులు నిర్వహించారు. శుక్రవారం ఆయన బాధ్యతలు చేపట్టిన వెంటనే కడప నగరంలోని నగరపాలక ఉన్నత పాఠశాల మెయిన్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జయనగర్ కాలనీ, నగరపాలక ఉన్నత పాఠశాల గాంధీనగర్ పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పదో తరగతి పరీక్షల్లో జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు ప్రణాళిక రూపొందించు కోవాలన్నారు. అనంతరం పాఠశాలలో తరగతి గదిలో పర్యవేక్షించి ఉపాధ్యాయు లతో సమావేశం ఏర్పాటు చేసి వారితో మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు లెసన్ ప్లాన్ తప్పనిసరిగా రాయాలని ఆదేశించారు. ఎల్ఐపీ ప్రోగ్రాం ఇంప్లిమెంట్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో కడప ఉప విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి, కడప మండల విద్యాశాఖాధికారి పాలెం నారాయణ పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

**పెండ్లిమర్రి, మార్చి 17, ప్రభాతవార్త:**



చిరు ధాన్యాలు వాడి అందరూ ఆరోగ్యంగా ఉండాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఆనంద్ నాయక్ అన్నారు. శుక్రవారం పెండ్లిమర్రి మండల సమాఖ్య నందు చిరుధాన్యాల మహోత్సవంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులు ఎఫ్‌పీవో సభ్యులు చిరుధాన్యాలను పండించి వాటి ద్వారా తయారు చేసే ఉత్పత్తులను తయారు చేసుకొని పిల్లలకు, పెద్దలకు అందరూ పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. స్వయం సహాయక సంఘ సభ్యులు మహిళా రైతుల ద్వారా ఎన్ఆర్ఎల్ఎం మార్గదర్శకాలు పాటించి చిరుధాన్యాల పరిధిని విస్తరించాలని తెలిపారు. తహసీల్దార్ ఉదయ్ బాస్కర్ రాజు మాట్లాడుతూ పూర్వకాలంలో తినే తిండి తిని అనారోగ్య సమస్యలు రాకుండా ఆరోగ్య వంతులు గా ఉండాలన్నారు. మండల అభివృద్ధి అధికారి అల్తాఫ్ హుసేన్, వ్యవసాయాధి కారిని బ్లెస్సీ, ఏరియా కోఆర్డినేటర్ రఘునాథ రెడ్డి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు వెంకట స్వామి, రెడ్డయ్య, రాధిక, ఏపీఎంలు వెంకటేశ్వరరావు, పూర్ణిమాదేవి, సీసీలు వీవోఏలు హాజరయ్యారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్



**పోరుమామిళ్ళ రూరల్, మార్చి 17ప్రభాతవార్త:**

పోరుమామిళ్ళలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్. ప్రకాష్‌రావు అధ్యక్షతన భౌతిక శాస్త్ర అధ్యాపకులు వెంకటరావు పర్యవేక్షణలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్. ప్రకాష్‌రావు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఉన్న విద్య ఆవశ్యకత, హస్టల్ వసతి, విద్యార్థుల ప్రభుత్వ ప్రయోజన పథకాలు, స్కిల్ హబ్ ఉపయోగాలు అడ్మిషన్స్‌పై మాట్లాడారు. ఈ సమావేశంలో కళాశాల అధ్యాపకులు మధు, పీడి నరసింహారెడ్డి, రవిచంద్ర, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శరవేగంగా శ్రీవారి ఆలయ అభివృద్ధి పనులు

**గాలివీడు, మార్చి 17ప్రభాతవార్త:**



ఉత్తరాయణంలో శ్రీవారి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించేందుకు శరవేగంగా సన్నాహాలు కొనసాగిస్తున్నట్లు ఈవో కొండారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గాలివీడులో పర్యటించిన ఆయన పెద్దూరు బ్రాహ్మణ వీధిలో శ్రీ వెంకటేశ్వరాలయ అభివృద్ధి పనులను కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ప్రధాన ఆలయం చుట్టూ లెవలింగ్ పనులు, ధ్వజస్థంభం, మూల విరాట్ మూర్తులు, ఇతరత్రా పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఆయన వెంట కమిటీ సభ్యులు హరికృష్ణ, రెడ్డి రిషికేషన్, వీరారెడ్డి, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 18న వీరభద్రస్వామి దేవస్థానం వార్షికోత్సవ వేడుకలు

### దేవస్థానం కమిటీ సభ్యులు

**బద్వేలు అర్బన్, మార్చి 17 ప్రభాతవార్త :**



పట్టణంలోని పోరుమామిళ్ళ రోడ్‌లో వెలసిన శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం అష్టమ వార్షికోత్సవ కుంబాభిషేక మహోత్సవ కార్యక్రమం ఈ నెల 18వ తారీఖున వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య వైభవంగా నిర్వహించడం జరుగుతుందని దేవస్థానం కమిటీ ఛైర్మెన్ దేవతి సురేంద్ర, సెక్రటరి వడ్లపూటి నాగభూషణం, ట్రెజరర్ చిప్పగిరి ఆంజనేయులు శాశ్వత ధర్మకర్త ప్రొద్దుటూరు కిషోర్ కుమార్ తెలియజేశారు. స్వామివారి అష్టమ వార్షికోత్సవం పురస్కరించుకొని శనివారం ఉదయం 8 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనం, రుత్వి గ్వరణం, స్వామి వార్లకు మహన్యాసక రుద్రాభిషేకం, జపాలు, శాంతి పౌష్ఠిక హోమాలు, గణపతి హోమం, రుద్ర హోమం, నవగ్రహ హోమం, ఆయుష్య హోమాలతో పాటు కుంబాభిషేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటలకు శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి మరియు ఆర్యవైశ్య యువజన సంఘం విఎస్ యూత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సాయంత్రం 4 గంటలకు స్వామి వారి గ్రామోత్సవ కార్యక్రమాన్ని పలు సాంస్కృతిక కార్యక్రమాల మధ్య శాస్రోక్తంగా వేదపండితులు బ్రహ్మశ్రీ ఓరుగంటి సీతారామ శర్మ మంత్రోచ్ఛరణల మధ్య నిర్వహించడం జరుగుతుందన్నారు.

## వీరభద్రాలయంలో రాహుకాల పూజలు



**రాయచోటి టౌన్, మార్చి 17ప్రభాతవార్త:**

రాయచోటి పట్టణంలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో శుక్రవారం రాహుకాల పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆలయ కమిటీ ఛైర్మెన్ పోలంరెడ్డి విజయమ్మ ఆలయ కార్యనిర్వాహణాధికారి డి.వి. రమణారెడ్డి, పాలక మండలి సభ్యులు, ఆలయ అర్చకులు శంకరయ్య, స్వాములు భద్రకాళీ అమ్మవారిని వివిధ రకాల పుష్పాలు, పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి, ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం రాయచోటి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి భద్రకాళీ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా రాహుకాల పూజ విశిష్టతను భక్తులకు వివరించి వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలను అందజేసినట్లు ఆలయ ఈవో డి.వి. రమణరెడ్డి తెలియజేశారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డికి ఘన సన్మానం



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

**పులివెందుల, మార్చి 17, ప్రభాతవార్త :**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎన్నికై మొదటిసారిగా పులివెందులకు వచ్చిన ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రారెడ్డిని ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. తన గెలుపునకు కృషి చేసిన జిల్లా స్పోర్ట్స్ అధికారి ఎం.రామచంద్రారెడ్డి, వైఎస్ఆర్ గురుకుల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, పులివెందుల బాలుర కళాశాల ప్రిన్సిపల్ బండ్లపల్లె నజురుల్లాల ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. మీ సమస్యలు సాధనలో ముందుంటానని, పార్ట్‌టైం టీచర్లను కాంట్రాక్టు టీచర్లుగా పరిగణించేలా కృషి చేస్తానని మొదటి మాటగా ఇస్తున్నానని ఎలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బయ్య, అమర్‌నాథ్‌రెడ్డి, నాగరాజు, సువర్ణ, నాగేంద్ర, సిద్దయ్య, ఉత్తమ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు వయస్సుతో సంబంధం లేదు

**- ఎపి ప్రొడక్షన్ వారు నిర్మించిన టార్చ్ బెరర్ షార్ట్ ఫిలిం విడుదల**



**రాయచోటి, మార్చి 17ప్రభాతవార్త:**

విద్యార్థుల్లో ప్రతిభకు వయస్సుతో సంబంధం లేదని శ్రీసాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణంమాసాపేటకు చెందిన ఎజె ప్రొడక్షన్ నిర్మాత అజ్మత్ డైరెక్టర్ అశోక్ ఆధ్వర్యంలో నటుడు అబ్జల్, నటిగా మేహరున్నిసాలు నటించిన టార్చ్ బెరర్ షార్ట్ ఫిలింను శుక్రవారం శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ ఈశ్వర్ ప్రసాద్, వైకాపా నాయ కులు సుగావాసి శ్యామ్‌లు లాంచ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నటుడు చదువుకుంటూ విద్యార్థి దశలోనే షార్ట్ ఫిలింలో నటించడం చాలా సం తోషదాయకమన్నారు. అదే విధంగా వారి తల్లిదండ్రులు కూడా వారిని తల్లిదం డ్రులు కూడా వారిని నటుడుగా ప్రోత్సహించడం చాలా అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో సమాజానికి ఉపయోగపడే విధంగా చిత్రాలు తియాలన్నారు. టార్చ్ బెరర్ చిత్ర బృందానికి వారు శుభాకాంక్షలు తెలియజేశారు. నటుడు మాట్లా డుతూ తమ తల్లిదండ్రుల ఆదరణతోనే ఈ షార్ట్ ఫిలింలో హిరోగా నటించా నన్నారు. కొన్ని రోజులు పాటు చదువుకు కూడా దూరంగా ఉండాల్సి వచ్చింద న్నారు. షార్ట్ ఫిలిం చిత్రీకరణతో పాటు నటులుగా పాల్గొన్న ప్రతిఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల అధ్యాప కులు, విద్యార్థిని విద్యార్థులు,